నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 18 మే 2023

ముదిరాజ్ మహాసభ దుబ్బాక నియోజకవర్గ యూత్ కన్వీనర్‌గా ఆంజనేయులు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని మల్లాయిపల్లి వార్డుకు చెందిన చుక్క ఆంజనేయులు ముదిరాజ్ మహాసభ దుబ్బాక నియోజకవర్గ యూత్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న విషయం విధితమే. అయితే బండ ప్రకాష్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం పట్ల ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకర్గంలోని ముదిరాజ్ సమా జం ఆర్థికాభివృద్ధి, మహిళా సాధికారత కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు. ప్రత్యేక ప్రోత్సాహమందించిన రాష్ట్ర కార్యవ ర్గ సభ్యులు దమ్మిగారి కనకయ్య, గుండపల్లి శ్రీను,బల్ల సత్తయ్య, అల్లుడు జగన్,కీసరి రాములుకుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సంపూర్ణ అంధత్వ నిర్మూలనే కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలనే సీఎం కేసీఆర్ లక్ష్యమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి గుప్తా అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని 16వ వార్డు సెయింట్ జేవియర్ స్కూల్లో లక్ష్మీ ప్రసన్న కాలనీలో కంటి వెలుగును బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో, మంత్రి హరీశ్‌రావు సారథ్యంలో దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలతో తెలంగాణ అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రంలోని కంటి వెలుగు కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని వారి రాష్ట్రాల్లో ప్రారంభం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, ఉప్పల మెట్టయ్య, సేయింట్ జేవియర్ స్కూల్ యజమాన్యం శ్రీనివాస్, జిల్లా సంక్షేమ బాలల సభ్యులు దేశబోయిన నర్సింలు, వైద్య సిబ్బంది, నాయ కులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ యార్డులోని ధాన్యం పరిశీలించిన పీడీ డీఆర్డీఏ

నవతెలంగాణ-తొగుట

వ్యవసాయ మార్కెట్ యార్డులో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీడీ డీఆర్డీఏ చంద్రమోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమరయ్యతో కలిసి బుధవారం పరిశీలించారు. కొనుగోలు విధానాన్ని గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. లారీల సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఏపీఎం మగ్దూం అలీ, సెంటర్ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

కోట మైసమ్మ రోడ్డు శరవేగంగా పూర్తి చేస్తాం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఇంద్రపార్క్ నుంచి కోట మైసమ్మ రోడ్డు పనులు శరవేగంగా పూర్తి చేస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. పేదల సహకారంతో కోట మైసమ్మ రోడ్డు ఢిల్లీ వాళ్ల హోటల్ నుంచి విస్తరణ పనులు ఒకటి రెండు రోజుల్లో ప్రారంభమవుతాయన్నారు. విద్యుత్ లైన్, మిషన్ భగీరథ, ఇతర పనులను అధికారులు చేపడుతున్నారన్నారు. వివిధ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. స్థానిక ఇంద్రా పార్క్ నుండి రైల్వే స్టేషన్ వరకు ఈ రోడ్డు అనుసంధానంగా ఉంటుందని.. పనులు పూర్తి చేయాలని కోరినట్లు అని చెప్పారు. అయితే ఇండ్ల తొలగింపు చివరి దశలో ఉందని.. ఇల్లు తొలగినచోట మురికి కాలలు విద్యుత్ స్తంభాల మార్పులు చేర్పులు జరుగుతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో ఇండ్ల తొలగింపుకు ఇంటి యజమానులు సహకరిస్తారన్నారు. ప్రభుత్వపరంగా అరులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇస్తున్నామని, మరికొందరికి ఇవ్వటానికి సిద్ధమన్నారు. ప్రభుత్వపరంగా ఇండ్లు కోల్పోయిన వారికి ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజల సహకారంతో రోడ్డు త్వరలోనే పూర్తి అవుతుందన్నారు. ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి రోడ్డును చాలాసార్లు పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారని ఆయన చెప్పారు.

బాధిత కుటుంబానికి జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

మిరుదొడ్డి ఎస్సి హాస్టల్‌లో వాచ్మెన్‌గా పని చేస్తున్న పర్శరాములు ప్రమా దవశాత్తు చెరువులో కాలుజారి పడి మృతి చెందడం బాధాకరమని దుబ్బాక జెడ్పీ టీసీ కడతల రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం బాధిత కుటు ంబాన్ని జెడ్పీటీసీ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరశురాములు మరణం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. అధైర్య పడొద్దని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కండ్ల కొయ్య పర్శారాములు, బీఆర్ఎస్ నాయకులు చింతల కృష్ణ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కపల్లి మహేందర్,మండల పరమేష్, అరవింద్ తదితరులున్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



నవతెలంగాణ-దౌల్తాబాద్

క్రీడల్లో గెలుపోటములు సహజమని.. వాటిని తట్టుకుని నిలబడిన అప్పుడే జీవితంలో విజయం సాధ్యం అవుతుందని బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండలాధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామ ంలో రణం సాయగౌడ్ ఈశ్వరమ్మ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రార ంభించి మాట్లాడారు. క్రీడల్లో యువత ముందుండాలన్నారు. ఇంత పెద్ద ఎత్తున క్రికెట్ టోర్న మెంట్ నిర్వహించిన వారికి ఎలాంటి అవసరమైన అండగా ఉంటా మన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్నం శెట్టి శివ కుమార్, సర్పంచ్ బాబు, గ్రామ సమితి అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి శాలువాతో ఘన సన్మానం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గడ్డం స్వప్న, కనకయ్య దంపతుల కూతురు గడ్డం ఆశ్రిత ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాల్లో 465/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించింది. కాగా బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆశ్రితను ఘనంగా శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో ఎంపీపీ బాలేశం గౌడ్, ఎంఎ టీసీ కవిత శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, మండల కో ఆప్షన్ ఎక్బల్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, మాజీ సర్పంచ్ కరుణాకర్, ఉప సర్పంచ్ బింగి మల్లేష్, వార్డు సభ్యులు మచ్చ గణేష్, తండ్రి కనకయ్య, తదితరులు పాల్గొన్నార

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-జోగిపేట

తీవ్ర మనస్థాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జోగిపేట పట్టణంలో బుధవారం జరిగింది. జోగిపేట ఎస్ఐ సామ్యానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేటకు చెందిన కే.శ్రీనివాస్ (35) అనే యువకుడు మంగళవారం రాత్రి ఇంట్లో ఉరేవేసుకుని అత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం 8 గంటల వరకు తన గది నుంచి బయటకు రాకపోవడంతో.. డోర్‌కు గడియ పెట్టి ఉండడంతో ఇరుగుపోరుగు వారిని పిలిపించి, డోర్ గొళ్లేంను పగలగొట్టి చూడగా శ్రీనివాస్ ఫ్యాన్‌కు వేలాడుతూ విగతజీవిగా కనిపించాడు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయగా.. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ సామ్యానాయక్ వివరాలను సేకరించారు. ఈ మేరకు మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ప్యాడీ క్లీనర్ అందజేత

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ రాగుల సారయ్య సహకారంతో కొనుగోలు కేంద్రానికి ప్యాడిక్లినర్‌ను బుధవారం అందజేశారు. నంగునూరు మండలంలోని రాజగోపాలపేట గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో ప్యాడిక్లీనర్‌ను మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల రాజేందర్, ఎంపీ టీసీ జాజాల సుమలత చందు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కమాల్ షరీఫ్, రాజుగౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరమాండ్ల మల్లేశం, ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ యాదగిరి, మైనార్టీ మండల అధ్యక్షులు ఇజారొద్దీన్, ఈశ్వరయ్య వివో లీడర్లు లక్ష్మీ, సునీత, గంగారాం, వాణి పాల్గొన్నారు.

సత్యసాయి ఇండస్ట్రీలో అక్రమ దందా

- లారీ వడ్లకు 6 క్వింటాళ్లు అదనం
- కలెక్టర్ వాహనాన్ని అడ్డుకున్న రైతులు
- రైతులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు : జెడ్పీటీసీ



నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రం కొల్చారంలోని సత్యసాయి ఇండస్ట్రీలో అక్రమ దందా కొనసాగుతుందని.. దీన్ని వెంటనే అరికట్టాలని స్థానిక రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కొల్చారం ఇండస్ట్రీస్ ముందు జాతీయ రహదారిపై రోడ్డుకు అడ్డంగా ద్విచక్ర వాహనాలను పెట్టి రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. సత్యసాయి ఇండస్ట్రీస్ యజమాని రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ లారీ లోడు వడ్లకు ఐదు నుంచి ఆరు క్వింటాళ్ల ధాన్యాన్ని అదనంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా బస్తాకు 42 కిలోలు తూకం వేయగా రైస్ మిల్ యజమానులు తాలు పేరుతో అదనంగా బస్తాపై కిలో ధాన్యం తూకం వేసుకుంటున్నారన్నారు. అంతేకాకుండా సత్యసాయి ఇండస్ట్రీస్ కి వచ్చిన ధాన్యం లారీలను రైతులు అనుమానం వ్యక్తం చేస్తూ ధాన్యం లారీని తూకం వేయగా లారీ వడ్లకు 6 క్వింటాలు తేడాలు రావడం ఏమిటని ప్రశ్నించారు. సత్యసాయి ఇండస్ట్రీస్ యజమాన్యం వ్యవహరిస్తున్న అక్రమ దందాకు తక్షణమే అడ్డుకట్ట వేసి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. కాగా రైతులు నిరసన తెలుపుతున్న క్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అటువైపు వెళుండగా.. రైతులు అడ్డుకున్నారు. దీంతో స్పందించిన కలెక్టర్ సత్యసాయి ఇండస్ట్రీస్‌లోని రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

రైతులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు : జెడ్పీటీసీ

వ్యవసాయమే జీవనాధారంగా కష్టపడి పండించిన ధాన్యంలో అక్రమంగా దోచుకోవడం సరైనది కాదని కొల్చారం జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ రైస్ మిల్ యజమాని చేస్తున్న వ్యవహారం పై అసహనం వ్యక్తం చేశారు. రైస్ మిల్ యజమానులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ రైతులను రాజును చేయాలని ఆకాంక్షిస్తున్న నేపథ్యంలో కొందరు అక్రమార్కులు చేస్తున్న అక్రమ దందాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఉన్నతాధికారులతో చర్చించి రైతులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.



త్వరలోనే అందుబాటులోకి చిల్డ్రన్స్ పార్క్



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 18వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న చిల్డ్రన్స్ పార్క్‌ను పట్టణ ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తెస్తామని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి చెప్పారు. ఈ పార్క్ నిర్మాణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. టీయూఎఫ్ఐడిసి నిధులు రూ.10 లక్షలు, ఎస్‌డిఎఫ్ నిధులు రూ.5 లక్షల వ్యయంతో పిల్లలు ఆడుకోవడానికి పలు రకాల క్రీడా సామగ్రిని, పిల్లలు కూర్చోవడానికి పండ్ల ఆకృతిలో కూడిన సిమెంట్ బల్లలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆ తర్వాత పురపాలిక పరిధిలోని లచ్చపేట పదో వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది దిలీప్, రాజు ఉన్నారు.

సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన

- తెలుగు సాహిత్య రంగంలో గుర్తింపు తెచ్చిన మల్లినాథ సూరి
- స్థల పరిశీలన చేసిన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, కలెక్టర్ రాజార్షి షా



నవతెలంగాణ- కొల్చారం

తెలుగు సాహిత్య రంగంలో జాతీయ స్థాయిలో ఖ్యాతి తెచ్చిన మల్లినాథ సూరి.. మండల కేంద్రమైన కొల్చారంలో జన్మించడం ఇక్కడి ప్రజలకు గర్వించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య కౌన్సిల్ చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు. ఆయన స్వస్థలం కొల్చారంలో కోలాచల మల్లినాథసూరి పేర సంస్కృత విశ్వ విద్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాచరణకు ఆదేశించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నర్సాపూర్ శాసనసభ్యులు మదన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రమేష్, కౌన్సిల్ వైస్ చైర్మన్ వెంకటరమణ, మహారాష్ట్రలోని రామ్టెక్ సాంస్కృతిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మధుసూదన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం సాంస్కృతిక అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ నీలకంఠం, కాలేజీ ఎడ్యుకేషన్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డా. యాదగిరిలతో కలిసి విశ్వవిద్యాలయం కోసం అధికారులు గుర్తించిన 30 ఎకరాల స్థలం ప్రాంతాన్ని, మరోచోట గుర్తించిన 27 ఎకరాల స్థలాలను లింబాద్రి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలుగు సాహిత్య రంగంలో మెదక్ జిల్లాకు వన్నె తెచ్చిన మల్లినాథసూరి స్వస్థలమైన కొల్చారంలో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయుటకు కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యా శాఖను ఆదేశించారని గుర్తు చేశారు. విద్యా శాఖామంత్రి సూచనల మేరకు కొల్చారంలో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటుకు రెండు ప్రాంతాలలో స్థలాలను పరిశీలించామని, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నర్సాపూర్ శాసనసభ్యులు కూడా స్థలాలపై పూర్తి సమాచారమిచ్చారన్నారు. స్థలాలు రోడ్డుకు సమీపంలో ఉండడం, బోరు పడే అవకాశాలున్నాయని గుర్తించామన్నారు. మౌలిక సౌకర్యాలతో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటుకు స్థలం ఎంపికకై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని లింబాద్రి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్ర గౌడ్, ఆత్మ కమిటీ చైర్మెన్ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ సాయి రామ్, తహశీల్దార్ చంద్రశేఖర్, ఏంపీడీఓ గణేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సంతోష్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ దత్తత గ్రామంగా నర్సింహులపల్లి

- సంసద్ ఆదర్శ గ్రామ పంచాయతీ యోజనలో ఎంపిక
- గ్రామాభివృద్ధి పనులపై ఆయా శాఖాధికారుల సమావేశం



నవతెలంగాణ-బెజ్జంకి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంసద్ ఆదర్శ గ్రామ పంచాయతీ యోచనలో భాగంగా మండల పరిధిలోని నర్సింహులపల్లి గ్రామాన్ని కరీంనగర్ నియోజకవర్గ ఎంపీ బండి సంజయ్ దత్తత గ్రామంగా ఎంపిక చేసినట్టు అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సంసద్ ఆదర్శ గ్రామ పంచాయతీ యోజనలో నర్సింహులపల్లి గ్రామాభివృద్ధికి చేపట్టే పలు అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులతో డిప్యూటీ డీపీఓ ఓబులేసు సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహించారు. గ్రామంలోని అసంపూర్తి పనులను గుర్తించి వివిధ శాఖల నిధులతో పూర్తి చేసేల ప్రణాళిక చేపడతామని ఓబులేసు తెలిపారు. ఎంపీపీ నిర్మల, ఎంపీడీఓ దమ్మని రాము, ఎంపీఓ విష్ణు వర్ధన్, సర్పంచ్ కుసుంబ అంజవ్వ, ఎంఎటీసీ కొలిపాక రాజు, ఉప సర్పంచ్ కుంట హరీశ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి.. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా మండలంలో బుధవారం చెవిలో పువ్వు పెట్టుకుని వీవోఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి మద్దతు తెలిపి గోపాల స్వామి మాట్లాడారు. వీవోఏలకు రూ.26 వేలు ఇచ్చి, పది లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సెర్ప్ నుంచి వీవోఏలకు ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామ సంఘం గ్రేటింగ్‌కు సంబంధం లేకుండా ప్రతినెల వేతనాన్ని వీఓఏల వ్యక్తిగత ఖాతాల్లోనే జమ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వివోఏలను సీసీలుగా గుర్తించి వారికి ప్రమోషన్ ఇవ్వాలన్నారు. మహిళా గ్రూపులకు రీవలింగ్ పడు ఇచ్చి వడ్డే రుణాలు అందించాలన్నారు. ఎస్ఎస్‌జి మరియు వీవో లైవ్ మీటింగ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే కంప్యూటర్లు కొనుగోలు చేయాలన్నారు. వీవోఏలు యవయనా, మంగమ్మ, పద్మశామల, సుమలత, లక్ష్మి, లావణ్య, స్వప్న,సిద్ధిరాములు, భూపాల్,శోభ తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ కన్వీనర్‌గా మంద వనజ



నవతెలంగాణ-సిద్దిపేట

చింతమడక గ్రామానికి చెందిన మంద వనజను బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు బహుజన సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ పులి నీరజ తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నియామక పత్రాన్ని అందించారు. అనంతరం సిద్దిపేట మున్సిపల్ 13వ వార్డుకు ఈదరపు లక్ష్మి, 22వ వార్డుకు మంద అనురాధ, 31వ వార్డుకు సందులపురం ఉమ లను కన్వీనంలుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో బహుజన సమాజ్ పార్టీకి ప్రజల్లో ఎనలేని ఆదరణ వస్తుందని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేతకి హుండీ ఆదాయం రూ.33.51 లక్షలు

నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు కానుకల రూపంలో దాదాపు మూడు నెలల పాటు సమర్పించిన హుండీ ఆదాయాన్ని లెక్కించగా రూ.33,51,748 వచ్చినట్లు ఆలయ ఇంచార్జి కార్యనిర్వాహణ అధికారి శశిధర్ పేర్కొన్నారు. గత ఆరు నెలలుగా మిగిలిన కాయిన్స్ (చిల్లర)ను వారం రోజుల తర్వాత లెక్కించడం జరుగుతుందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ లెక్కింపు సాయంత్రం ఏడు గంటల వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చిత్తశుద్ధితో శ్రమిస్తే ఏదైనా సాధించొచ్చు

- గీతం బీఆర్క్ తొలి బ్యాచ్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ తొలి బ్యాచ్ విద్యార్థులకు (2018-23 విద్యా సంవత్సరం) బుధవారం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ ఐదేళ్లలో ఎంతో ఉద్విగ్నభరిత, ఉత్సాహపూరిత క్షణాలను గుర్తుచేసుకోవడానికి, స్నేహితులు, ఉపాధ్యాయులు, జూనియర్లతో వారు గడిపిన సమయాన్ని మననం చేసుకోవడానికి ఈ వీడ్కోలు వేదిక తోడ్పడింది. కిన్నెర సెమినార్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమం, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ సునీల్ కుమార్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైంది. తాము నిర్వహించిన విభిన్న కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లో పాల్గొని, పరిపూర్ణతను పెంపొందించుకున్న విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినం దించారు. 'ప్రయత్నించు, సేవ చేయి, వృద్ధిచెందు' అనే గీతం నినాదాన్ని ముందుకు తీసుకెళ్లి, బయటి ప్రపంచంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని చివరి ఏడాది విద్యార్థులకు ఆయన ఉద్బోధించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, విద్య పూర్తిచేసుకుని బయటకు వెళుతున్న విద్యార్థులను అభినందించారు. చిత్తశుద్ధితో శ్రమిస్తే ఏదైనా సాధించ వచ్చన్నారు. ఆటపాటలు, సినీ గీతాలకు తగిన లయబద్ధ నృత్యాలు, పాటలు, స్కిట్లతో సీనియర్లకు జూనియర్ విద్యార్థు లు వీడ్కోలు పలికారు. ఐదేళ్ల తమ అనుభవాలను ఈ వేదిక నుంచి సీనియర్లు పంచుకోవడంతో పాటు ఆ పాత మధురాలను గుర్తుచేసుకున్నారు.

వీవోఏలపై అధికారుల బెదిరింపులు ఆపాలి

- సమస్యను వెంటనే పరిష్కరించాలి
- డిఆర్డిఏ ఏపీడికి వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

ఐకెపి వీవోఏలపై అధికారుల బెదిరింపులు ఆపాలని.. సమస్యను వెంటనే పరిష్కరించాలని డీఆర్డిఏ ఏపీడి సూర్యరావుకు యూనియన్ నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐకెపి వీవోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నగేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 17వేల మంది వీవోఏలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం 31 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే.. పరిష్కరించాల్సిన ప్రభుత్వం, అధికారులు మండల స్థాయిలో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బెదిరిస్తున్న వారిపై చర్య తీసుకుని.. వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర సెర్ప్ ఆఫీసు నుంచి తొలగిస్తున్నట్టు ఎలాంటి ఉత్తర్వులు లేకున్నా.. మండల స్థాయి అధికారులు మాత్రం మీరు సమ్మె వదిలి జాయిన్ కాకుంటే మీ స్థానంలో ఇతరులను పెట్టుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. 20 ఏండ్ల నుంచి అనేక పనులు చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నా.. వారికి నెలకు రూ.3,900 మాత్రమే వస్తున్నా యని.. దీంతో వారు ఎలా బతుకుతారన్నారు. వెంటనే బెదిరింపులు ఆపి సమస్యను పరిష్కరించాలని కోరారు. బీమా సౌకర్యం కల్పించాలని, ఎస్‌హెచ్‌జి సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, పావలా వడ్డీ, అభయహస్తం డబ్బులు, శ్రీనిధి పావలా వడ్డీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అధైర్య పడకుండా ధైర్యంగా పోరాడాలని.. సమస్య పరిష్కా రమయ్యే వరకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీవోఏల నాయకులు అనిత ఆంజనే యులు, కవిత, భాగ్యలక్ష్మి, అనిత సుమలత, ఉమ, యమునా తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



నవతెలంగాణ-రాయపోల్

ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయానికి వచ్చిన రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలని ఐకెపి సిబ్బందిని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి ఆదేశించారు. బుధవారం రాయపోల్ మండలంలోని మంతూర్, ఆనాజీపూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంతూర్ గ్రామంలో రైతులు తమ ఐకెపి కేంద్రానికి జల్లి యంత్రం, అనాజీపూర్ కేంద్రానికి కాంట మిషన్ కావాలని కోరగా వాటిని అందజేసారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చిన వెంటనే తేమ శాతం పరిశీలించి వెంటనే కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత లేకుండా చూడలాన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మెన్ పాల రవీందర్ గౌడ్, మంతూర్ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, అనాజీపూర్ సర్పంచ్ శోభ, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, నాయకులు వెంకట్ గౌడ్, రామచంద్రం గౌడ్, శ్రీధర్, గురుప్రసాద్,బాలరాజ్,మహేందర్, సిసి రోజా, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం కమిటీ చైర్మెన్ రాగుల సారయ్య అధ్యక్షతన బుధవారం సిద్దన్నపేట మార్కెట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సహకారంతో యాసంగి సీజన్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు నంగునూరు మండలంలో 1035 మంది రైతుల నుంచి 41,748 క్వింటాళ్ల వరి ధాన్యాలు కొన్నట్టు తెలిపారు. 48 గంటల లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ అవడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినంకా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతుల నుండి నేరుగా ఐకేపీ సెంటర్లు ఏర్పాటు చేసి విత్తు లేకుండా కొనడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా రైతుల పక్షాన మన ప్రభుత్వం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పని నాగేంద్రం, సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, దువ్వల మల్లయ్యసర్పంచ్ డాకురి కనుకవ్వ, మార్కెట్ సెక్రటరీ వెంకటయ్య పాలకవర్గం సభ్యులు బూసిరెడ్డి నరోత్తం రెడ్డి, వల్లపురెడ్డి మోహన్ రెడ్డి, రేకులపల్లి వెంకట్ రెడ్డి, బండి మల్లేశం, మూల లక్ష్మరెడ్డి, ఎనగందుల రవి,బుఖ్యా కమలమ్మ, మార్కెట్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి సెమిస్టర్ సైన్స్ ప్రయోగ పరీక్షలు

నవతెలంగాణ-సిద్దిపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ రెండో, నాలుగోసెమిస్టర్ సైన్స్ ప్రయోగ పరీక్షలు 18 నుంచి ప్రారంభం అవుతున్నాయని రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ భవాని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయన్నారు. విద్యార్థులు తమ కళాశాల గుర్తింపు కార్డు, హాల్‌టికెట్ వెంట తెచ్చుకోవాలని సూచించారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
గురువారం 18 మే 2023

'ఛలో కొత్తగూడెం' సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

'బీజేపీ హటావో దేశ్‌కు బచావో' అనే నినాదంతో జూన్ 4న జరిగే సీపీఐ ఛలో కొత్తగూడెం బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఎ. రెహమాన్ ఓ ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానా లను అవలంబిస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి మే 4వ వరకు ఇంటి ఇంటికి సీపీఐ ప్రజా చైతన్య యాత్రలు, బహిరంగ సభల పేరిట ప్రచార ఉద్యమం నిర్వహించావ న్నారు. దేశం, రాష్ట్రంలో ఉన్న ప్రజలను చైతన్యవంతం చేస్తూ సీపీఐ తన వంతు కృషి చేసిందన్నారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా ఒక లక్ష మందితో జూన్ 4న కొత్తగూడెంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారని.. కావున మేధావులు ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.



లింగాయత్ భవనానికి రూ.25 వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-సంగారెడ్డి

కంది మండలంలోని అల్లూరు గ్రామంలో లింగాయత్ భవన నిర్మాణం కోసం డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం రూ.25 వేల విరాళం అందించారు. బుధవారం ఆయన నివాసం వద్ద అల్లూరు గ్రామ లింగాయత్ పెద్దలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లింగాయత్ సమాజం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-జహీరాబాద్

విధి నిర్వహణలో వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సంగారెడ్డి జిల్లా డిఎంఎంహెచ్ఓ సంగారెడ్డి అన్నారు. స్థానిక కమ్యూనిటీ వైద్యశాలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యులు సరైన సమయంలో విధులకు హాజరుకాన oదున వారి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతమంది డాక్టర్లు డ్యూటీలో ఉన్నారు.. ఓ.పికి ఎందుకు రావడం లేదని ఆరా తీశారు. రెండు గంటలు మాత్రమే ఓ.పి ఎందుకు చూస్తున్నా రని.. ఇది మంచి పరిణామం కాదన్నారు. పని విధానంలో మార్పు రావాలని సూ చించారు. అనంతరం ఏరియా సూపర్డెం ట్ డాక్టర్ శేషుకుమార్ చాంబర్‌కు వెళ్లి రికార్డులను పరిశీలించి.. సిబ్బందిని వేరువేరుగా ప్రశ్నించే వారి సమస్యలను తెలుసుకున్నారు.

అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

జహీరాబాద్‌కు చెందిన నరసయ్య గౌడ్ కుటుంబంతో కలిసి వచ్చి కొంత కాలం క్రితం నుంచి బొల్లారం మున్సిప ల్ పరిధిలోని పోచమ్మ బస్తిలో నివాస ముంటున్నాడు. అయితే అతడి కుమా రుడు బాబుగౌడ్ మాధవానికుంటలో పడి మంగళవారం ఆత్మహత్య చేసుకు న్నా డు. వారిది పేద కుటుంబం కావడంతో.. విషయం తెలుసుకున్న బొల్లారం మున్సి పల్ బీజేపీ అధ్యక్షుడు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బుధవారం మృతుని కుటుంబ సభ్యులను కలిసి తనవంతుగా అంతక్రియలకు రూ.10వేలసాయం అందజేశారు.

ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు



నవతెలంగాణ-సదాశివపేట

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహి ంచడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు ఓ చక్కటి వేదికగా మారిందని ఎంపీపీ తోట యాదమ్మ అన్నారు. మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరిగిన సీఎం కప్పు క్రీడా పోటీలు ముగిశాయి. కాగా ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభు త్వం యువకుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి, మండల విద్యాధికారి అంజయ్య, ఎంపీడీవో పూజ, సీఐ నవీన్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ వీరేశం, అధికారులు క్రీడాకారులు పీటీలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-జిన్నారం

ఉమ్మడి జిన్నారం మండల పరిధిలోని సోలక్‌పల్లి, జిన్నారం, గడ్డపోతారం ఎస్ఎస్ వన్, ఎస్ఎస్ టు, ప్రకృతి నివాస్, దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ పరిధిలోని 33/11 కేవీ సబ్ స్టేషన్లలో నేడు(గురువారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని జిన్నారం ఏఈ రాజు తెలిపారు. సబ్ స్టేషన్లలో మెయింటెనెన్స్ తదితర పనుల కారణంగా నేటి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్న విషయాన్ని వినియోగదారులు గమనించి.. సహకరించాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వ ర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మరియు మండల రైతు బంధు కోఆర్డినేటర్ పట్లోళ్ల అమరేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులు చేతుల్లో మోసపోకుండా ఉండేందుకే ప్రభు త్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుమిత్ర సుధీర్ రెడ్డి, ఏఓ అనిత, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ముంగి పరిశ్రమలో రాములు యాదవ్ గెలుపు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని బూచినేనిగడ్డపై గల ముంగి పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బీఎంఎస్ అభ్యర్థి మల్లేశంపై రాములు యాదవ్ 17 ఓట్ల మెజార్టీతో గెలిచాడు. బుధవారం జరిగిన ఎన్నికల్లో పరిశ్రమలోని 68 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా రాములు యాదవ్ 17 ఓట్ల మెజార్టీతో గెలిచాడు. దీంతో కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు.

ఐలాపూర్ బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

రాజకీయ నాయకులు, బిల్డర్ల చేతిలో మోసపోయిన ఐలాపూర్ బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఆయన మాట్లా డుతూ.. పేద మధ్యతరగతి ప్రజలు అద్దె కట్టలేక అవగా హన లోపంతో అక్కడ ఇళ్ళు కొన్నారన్నారు. అయితే అవగాహన కల్పించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిద్ర మత్తులో మునిగిపోయి కోర్టు ఆర్డర్ పేరిట అర్ధరాత్రి ఇండ్లు ఖాళీ చేయించి వారి మానవ హక్కులను హరించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు ఇండ్ల నిర్మాణ సమయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వల్లే బాధితులు రోడ్డున పడ్డారన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఇండ్లు స్థలాలు కొనేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని.. పేదలను మోసం చేసి స్థలాలు విక్రయించి సొమ్ము చేసుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం



నవతెలంగాణ-మునిపల్లి

మునిపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి బుధవారం సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఖరోద్దీన్, తెరాస నాయకులు సాయికుమార్, తహసిల్దార్ శివకుమార్, మండల విద్యాధికారి దశరథ్, ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం కప్ బహుమతులు అందజేత





నవతెలంగాణ-కల్హేర్

ఈనెల 15నుంచి బుధవారం వరకు మూడ్రోజుల పాటు జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, సర్టిఫికేట్లు అందజేశారు. కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో నిర్వహించిన ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల విజేతలకు ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య సర్పంచ్ కిష్టారెడ్డి, ఆత్మ చైర్మన్ రామ్ సింగ్‌తో కలిసి బహుమతులు అందజేశారు. అలాగే సిర్గాపూర్‌లో గెలుపొందిన క్రీడాకారులకు ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, జడ్పిటిసి రాఘవరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటలతో శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ పోటల్లో మండల స్థాయిలో ఎంపికైన వారిని జిల్లా స్థాయికి పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి, ఎంపీడీ వో సుజాత, జిల్లా కో ఆప్షన్ మెంబర్ అలి ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ సింగ్, తహసి ల్దార్ నాగేశ్వర్ రావు, ఎంపిడిఓ సంగ్రామ్, ఇన్చార్జి తాసిల్దార్, మండల పార్టీ అధ్య క్షుడు సంజీవరావు పాటిల్, ఎంపీటీసీ గుండమ్మ అంజయ్య, ఉపసర్పంచ్ ఈశ్వర్, వార్డు మెంబర్లు, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఆరు కన్నా ఎక్కువ ఓటర్లుంటే.. గృహాలను ఫిజికల్‌గా పరిశీలించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

స్పష్టమైన ఓటరు జాబితాను రూపొందించడానికి ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఈఆర్ఓ, ఏఈఆర్వోలకు సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి ఏరియా ఓటర్ జాబితాకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత ఆర్డిఓ, పటాన్చెరు, ఆర్‌సిపురం తహసిల్దార్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఒకే ఇంటి నంబర్‌లో ఆరు కన్నా ఎక్కువ ఓటర్లు నమోదైతే.. ఆ ఇండ్లను ఫిజికల్‌గా పరిశీలించాలన్నారు. అదేవిధంగా ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే ఇంట్లో నివాసం ఉంటూ వేరు వేరు పోలింగ్ స్టేషన్లలో ఓటరుగా ఉన్న వారి జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఎక్కువగా ఓటర్లు నమోదైన పెద్ద గేటెడ్ కమ్యూనిటీలను గుర్తించి అవసరమైతే పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో 13 కేటగిరీలలో బిఎల్ఓలను నియమించినట్టు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో 363 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో జిహెచ్ఎంసి పరిధిలో 109 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. గత 2018 ఎన్నికల్లో జీహెచ్ఎంసి ఏరియాలో 71.52 శాతం ఓటర్ టర్న్ అవుట్ నమోదయిందని, దానిని మరింత పెంచే దిశగా ఓటర్లకు అవగాహన కల్పించాలని, పెద్ద ఎత్తున స్వీప్ కార్యక్ర మాలు చేపట్టాలని ఏఈఆర్ఓ లకు సూచించారు.పటాన్చెరు నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలో ఆరు కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న 7355 ఇండ్లలో 6875 ఇండ్లను పరిశీలించడం పూర్తయిందని, ఇంకా 480 ఇండ్లను త్వరితగతిన వెరిఫై చేయాలని సంబంధిత ఏఈఆర్ఓ లకు ఆదేశించారు. 7355 ఇండ్లలో గల 92018 మంది ఓటర్లకు గాను క్షేత్ర పరిధిలో 78,956 ఓటర్లను వెరిఫై చేయడం జరిగిందని, అందులో 1527 మంది నుండి ఫారం-8 తీసుకోవడం జరిగిం దన్నారు. మరో 13062 మంది ఓటర్లను పరిశీలించాల్సి ఉందన్నారు. మొత్తం ఓటర్లలో 45 మంది మరో ప్రాంతానికి షిఫ్ట్ కాగా, 32 మంది చనిపోయినట్లు గుర్తించి ఓటర్ జాబితా నుండి తొలగించినట్లు వెల్లడించారు. పటాన్చెరు నియోజకవర్గంలో 260 లొకేషన్లలో 363 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 122 లొకేషన్లలో రెండు కన్నా ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ఫారం- 8 ఎన్ని వచ్చాయన్న వివరాలను ఇవ్వాలని, అదేవిధంగా బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించి ఆయా ఆక్టివిటీస్ చేయించాలని సంబంధిత ఏఈఆర్ఓలకు సూచించారు. పదిహేను వందల కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సంగారెడ్డి ఆర్డిఓ నగేష్, పటాన్చెరు ,ఆర్ సి పురం మండలాల తహసిల్దార్లు,జిల్లా ఎలక్షన్స్ సెల్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబర్చారు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని రంజోల్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో మూడ్రోజులుగా జరిగిన మండల స్థాయి క్రీడా పోటీల్లో క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభ కనబర్చారని మండల ప్రత్యేక అధికారి వసంతకుమారి అన్నారు. ఈనెల 15 నుంచి బుధవారం వరకు మూడ్రోజుల పాటు సాగిన సీఎం కప్పు క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఎంపీడీవో సుమతి ముఖ్య అతిథిగా పాల్గొని గెలిచినవారికి బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ క్రీడాకారులు జిల్లా స్థాయిలోనూ రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేష్, ఎంఈఓ బస్వరాజ్, వివిధ పాఠశాలల పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉత్తమ క్రీడాకారులు, అధికారులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని 3,4 వార్డుల్లో సీసీరోడ్డు పనులకు రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో భాగంగా మూడో వార్డులో రూ.90 లక్షలతో, నాలుగో వార్డులో రూ.90 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్, ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్‌లు చౌదరి ప్రకాష్, ఇంద్ర మోహన్ గౌడ్, శివ, రవి, నాసిర్, శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి వీరేశం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య, ఖలీమ్ పటేల్, నాయకులు మొబీన్, అక్బర్ హుస్సేన్, సాతాని శ్రీశైలం, జబ్బార్, మున్సిపల్ ఏఈ రాజేష్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

- ఘనాపూర్‌లోగ్రామదేవతల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే, శాసనమండలి మాజీ చైర్మెన్



నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో పాటు, యాదగిరిగుట్ట, కొండగట్టు, వేములవాడ, ఏడుపాయల తదితర దేవస్థానాలను ప్రముఖ పుణ్యక్షేత్రాలుగా తీర్చిదిదుతున్నారని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు సొంత నిధులతో 175కు పైగా దేవాలయాలను నిర్మించామన్నారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల నిర్మాణాలకు సైతం సంపూర్ణ ఆర్థిక సహకారం అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత కచేరి అందర్నీ అలరించింది. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయకుమార్, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ మహిపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కావ్యకాశి రెడ్డి, ఎంపీటీసీ నీనా చంద్రశేఖర్ రెడ్డి, భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మెరాజ్ ఖాన్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శరీర ధారుఢ్యానికి క్రీడలు దోహదం



నవతెలంగాణ-ఝరాసంగం

క్రీడలు శరీర దారుఢ్యతకు దోహదపడతాయని.. యువత క్రీడల్లో నైపుణ్యత పెంచుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంహెచ్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్ అన్నారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని మోడల్ స్కూల్ ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువత నైపుణ్యతను వెలికి తీసేందుకే ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన యువతకు జిల్లా స్థాయిలో ఎంపికలు ఉంటాయన్నారు. క్రీడల్లో రాణించిన యువతకు తన వంతుగా సహాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయదేవ్, ఎంపీడీవో సుజాత, స్థానిక ఎస్ఐ రాజేందర్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్, సూపరిండెంట్ మారుతి విట్టోభ, ఎంపీఓ లక్ష్మయ్య, ఏఎవో రాజ్ కుమార్, సిహెచ్ఓ సుదర్శన్, గ్రామ సర్పంచ్ జగదీశ్వర్, ఆలయ చైర్మెన్ వెంకటేశం గుప్తా, బిఆర్ఎస్ నాయకులు సంగమేశ్వర్, వెంకటేశం,ఎజాజ్ బాబా, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్ గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని మల్కాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజుగౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని రూపొందిచ్చారన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఉచితంగా కంటి పరీక్షలు కళ్ళ అద్దాలు అవసరమైన వారికి శాస్త్ర చికిత్సలు మందులను అందజేస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడిక ల్ ఆఫీసర్ డాక్టర్ విద్య, కంటి వైద్య నిపుణులు వెంకటేష్, సూపర్‌వైజర్, మంగమ్మ, డీఈఓ నవనీత,, ఏఎన్ఎంలు రాదాబాయ్, నింగమ్మ, ఎంపీహెచ్ఏ ప్రభాకర్, అంగన్వాడీ, టీచర్, మంగ, ఆశా వర్కర్లు లావణ్య లక్ష్మి, నాయకులు, రమేష్, కిషోర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొన్న సంగారెడ్డి నాయకులు



నవతెలంగాణ-సంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరుగుతున్న 2023 మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయడానికి మేదరి మహేంద్ర సంఘం సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు తరలివెళ్లి.. ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేదరి మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు అంబా దాస్, గౌరవ అధ్యక్షుడు నంది కంటి నర్సింలు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర, కోశాధికారి పులి రాజేష్ కుమార్, ప్రచార కార్యదర్శి తోకల లక్ష్మి నారాయణ, వర్కింగ్ ప్రసిడెంట్ దైవకుల సత్యనారాయణ, మహిళా నాయకురాల్లు జగదాంబ, మంగమ్మ, యువ నాయకులు అనిల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎన్ ఆధ్వర్యంలో రేపు జాబ్‌మేళా

నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్‌లో గల ప్రముఖ ఫార్మా కంపెనీ ఎంఎస్ఎన్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రేపు(శుక్రవారం) సంగారెడ్డి జాబ్‌మేళ నిర్వహించనున్నారు. సంగారెడ్డి శాంతి నగర్‌లో గల రాయల్ జూనియర్ కళాశాలలో ఉదయం 9:00 గంటల నుంచి ఇంటర్వ్యూలు జరగనున్నాయి. ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ 2022, 2023ల్లో పాసైన అభ్యర్థులు మాత్రమే అర్హులు. అభ్యర్థుల వయస్సు 20ఏండ్ల లోపు ఉండాలి. ఎంపికైన వారికి నెలకు రూ.11,000, సబ్సిడీస్ క్యాంటీన్స్, హాస్టల్ వసతి ఉంటుంది. కంపెనీ నుంచి ఫ్రీ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం ఉంటు oది. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు కంపెనీవారి నిధులచే ప్రముఖ యూనివర్సిటీ నుండి 3 ఏండ్ల డిగ్రీ చదివించబడుతుంది. మరిన్ని వివరాలకి 9182063878 నెంబర్‌ను సంప్రదించగలరు.....

ఫోన్ పోయిందా.. కంగారు పడకండి

సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో నమోదు చేయండి

- జిల్లా ఎస్పీ రమణ కుమార్



నవతెలంగాణ-సంగారెడ్డి

సెల్‌ఫోన్‌పోతే కంగారు పడకుండా సిఈఐఆర్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ సూచించారు. పోయిన సెల్ ఫోన్‌లను సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి భాదితులకు బుధవారం అందజేశారు. సంగారెడ్డి జిల్లా బీడీఎల్ -భానూర్‌కు చెందిన గోశాయి రమేష్ గత నెలలో పటాన్‌చెరు నుంచి తన స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో ఫోన్ పోగొట్టుకున్నాడు. నూతన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ గురించి అవగాహన కలిగి మీ సేవలో మొబైల్ లాస్ట్ అప్లికేషన్ చేసి, బీడీఎల్-భానూర్ పోలీస్ స్టేషన్‌లో ధరఖాస్తు చేశారు. దీంతో వారు సిఈఐఆర్ అప్లికేషన్ సహకారంతో పోయిన సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. అలాగే సంగారెడ్డి జిల్లా, ఆందోల్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన చెట్టుకింది మహిపాల్ గతేడాది సంగారెడ్డి బస్‌స్టాప్‌లో తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. నూతనంగా వచ్చిన సిఈఐఆర్ గురించి తెలిసి.. మీ సేవలో మొబైల్ లాస్ట్ అప్లికేషన్ చేసి, సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేయగా.. వారు సిఈఐఆర్ అప్లికేషన్ సహకారంతో పోయిన సెల్ ఫోన్‌ను రికవరీ చేసి సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సిఈఐఆర్ ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడినా నేరుగా సిఈఐఆర్ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ చేయడం ద్వారా ఆ మొబైల్ పని చేయదని, ఎలాంటి సిమ్ వేసిన వెంటనే అలర్ట్ రావడం జరుగుతుందని.. తద్వారా పోయిన మొబైల్ గుర్తించడం సులభమౌతుంద న్నారు. నెల రోజుల వ్యవధిలోనే జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో సిఈఐఆర్ అప్లికేషన్ సహకారంతో 50కు పైగా ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందించామన్నారు. కాబట్టి ప్రజలు సిఈఐఆర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రేణుక ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్టాపనలో చింతా సాయినాథ్



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ముబారక్‌పూర్ గ్రామంలో బుధశారం జరిగిన రేణుక ఎల్లమ్మ మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ గారి తనయుడు యువ నాయకులు చింత సాయినాథ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముబారక్‌పూర్‌లో ఇంత పెద్ద ఎత్తున అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన జరుపుకుంటున్న గ్రామ ప్రజలందరికీ ఆ రేణుక ఎల్లమ్మ మాత అమ్మవారి చల్లని దీవెనలు ఎప్పటికి ఉండాలన్నారు. గుడికి ఏమైనా నిధులు ఇవ్వాలని ఆయన్ను సర్పంచ్ శ్రీవాణి దశరథ్ కోరాగా.. నాన్నతో మాట్లాడి తప్పకుండా రూ.5 లక్షలు ఇప్పిస్తామన్నారు. అనంతరం ఆయన్ను సర్పంచ్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, పార్టీ మండలాధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, వెల్టూర్ సర్పంచ్ లక్ష్మారెడ్డి, ఆత్మకూర్ ఎంపిటిసి సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ పార్టీ అధ్యక్షులు సుధాకర్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సదాశివపేట

నిజాంపూర్ ప్రాంతంలో ఉన్న చదువరి చెరువు నుంచి ఇష్టానుసారంగా అక్రమంగా మట్టిని తరలిస్తూ.. వ్యాపారం చేస్తున్న వారిపై జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కమిటీ కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. నిజాంపూర్ గ్రామంలో ఉన్న చెరువు నుంచి జేసీబీ సాయం తో ప్రతిరోజు పెద్ద పెద్ద టిప్పర్లతో మట్టిని ఇతర ప్రాంతా లకు అక్రమంగా తరలిస్తున్నారన్నారు. దీంతో చెరువులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయన్నారు. జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సదాశివ పేట ప్రాం తంలో ఇంత దర్జాగా అక్రమాలు చేస్తూ మట్టిని తరలిస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా వ్యాపారం చేస్తున్న వారిపై స్థానిక తాసిల్దార్, అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులను స్పందించి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఐలాపూర్ బాధితులకు అండగా ఉంటాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఐలాపూర్ బాధితులకు అండగా ఉంటామని పటాన్‌చెరు మాజీ జెడ్పిటిసి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ బాధితులకు భరోసనిచ్చారు. బుధవారం ఇస్నాపూర్‌లోని తన కార్యాలయంలో విలేకర్లతో మాటాడుతూ.. అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో గత కొన్నేండ్లుగా ఇల్లు నిర్మించుకొని అక్కడ స్థిరపడ్డ ఐలాపూర్‌తాండకు చెందిన వారితోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి స్థిరపడ్డ పేదల ఇండ్లను అధికారులను అడ్డుపెట్టుకొని కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఇన్ని ఏండ్ల నుంచి ఏమి ఎరగనట్టుగా ఉండి.. సుప్రీంకోర్టులో తనపై ఒక వ్యక్తి ఆరోపణ చేశారని దానివల్ల తన ఎమ్మెల్యే పదవికి ఎక్కడ ముప్పు వస్తుందోనని తెరవెనక ఉండి పేదల ఇళ్లను కూల్చివేయించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సూచనల మేరకు 1200 వందల ఎకరాల విస్తీర్ణం గల ఐలాపూర్ భూములను పరిశ్రమలకు కట్టుపెట్టడానికి ఒప్పందం కుదుర్చుకున్నారని విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టడానికే ప్రెస్‌మీట్ పెట్టి అండగా ఉంటా నని హామీలు ఇస్తూ మరోసారి వారిని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మునిసిపల్ చైర్మెన్లు, ఎంతోమంది పేదల భూములను ఆక్రమించుకున్నారని పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు.. ఐలాపూర్‌లో మాత్రం కొంతమంది ఫిర్యాదు ఇవ్వడంతోనే కూల్చివేశామని ఎమ్మెల్యే చెప్పటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఐలాపూర్ తండాలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు సరైన న్యాయం చేయాలని లేని పక్షంలో బాధితుల వెంట బీజేపీ అండగా ఉండి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్ గౌడ్, భారతి నగర్ డివిజన్ అధ్యక్షుడు మన్నే శ్రీకాంత్, పటాన్‌చెరు మండల అధ్యక్షుడు వీరేశం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ధనరాజ్, బీజేపీ నాయకులు యాదగిరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

31వ రోజుకు ఐకేపీ వీవోఏల సమ్మె



నవతెలంగాణ-జోగిపేట

సమస్యలు పరిష్కరించాలనీ ఐకేపీ వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అర్హులైన వీఓఏలను వెంటనే సి సి లుగా ప్రమోషన్స్ కల్పించాలన్నారు. తాము కూడా తెలంగాణ బిడ్డలమనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల మండలాధ్యక్షులు మల్లన్న, కార్యదర్శి ఆంజనేయులు కోశాధికారి విజయ, ఉపాధ్యక్షులు అబ్దుల్ ఫహీం, వీఓఏలు స్వప్న సునీత కవిత లక్ష్మి చంద్రిక అనిత రేణుక సంజీవులు ఆర్షియ, వీరమని, భాగయ్య, సువర్ణ, లాయక్ అలి, గోపాల్, బి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
మెదక్
గురువారం 18 మే 2023



శ్రీ చైతన్య ఐఐటీలో స్టేట్ ర్యాంక్ విద్యార్థికి సన్మానం



నవతెలంగాణ-చేగుంట

ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో చేగుంట పట్టణానికి చెందిన ఎర్ర సుమిత్ర నర్సింలు కుమారుడు ఎర్ర బబ్లు ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య ఐఐటి అకాడమీలో 467 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించి న విద్యార్థికి చేగుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ మంచి కథ శ్రీనివాస్ శాలువాతో సన్మానం చేశారు. అనంతరం కొంత ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ చేగుంటకు అరుదైన గౌరవం తీసుకొచ్చారని, ఇటువంటి విద్యార్థులు ఇంకా ముందు చదువులో రాణించాలని, తల్లితండ్రులకు, గురువులకు చేగుంట మండలానికి, మరింత పేరు తేవాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రవి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య మద్దతు

నవతెలంగాణ-గజ్వేల్ : రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజులకు పైగా జరుగుతున్న వివోఏల సమ్మె జరుగుతున్నదని సిద్దిపేట జిల్లాలో 11 రోజులుగా సమ్మె జరుగుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి నంద బోయిన ఎల్లయ్య అన్నారు. బుధవారం వీవోఏల పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు, గృహ అవసరాలకనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వివోఏలను ఎలక్షన్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సమావేశాల అవసరాల కోసం వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించినా తెలంగాణ వచ్చిన తర్వాత తొలగించడం జరిగిందన్నారు. పేదరిక నిర్మూల కోసం పనిచేస్తూ తమరికి వేతనాలు సరిపడక అప్పులు చేస్తూ తమ కుటుంబాల్ని మాత్రం పేదల జాబితాలో నెట్టడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి వేతనాలు పెంచాలని సౌకర్యాలు అమలు చేయాలని సెర్పు ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏ సంఘం అధ్యక్షులు నికిత రుక్మిణి ఎల స్వామి,రాజు ,నరసింహులు యాదగిరి, శ్రీనివాస్, రూపాలత ,బిక్షపతి, రేణుక, వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-టేక్మాల్

కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన టేక్మాల్ మండల పరిధిలోని కార్లూర్ శివారులో బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పెద్ద గొల్ల మల్లయ్య(52) టీవీఎస్ ఎక్సెల్‌పై కార్దులూరు ఊర్లోకి వెళ్తుండగా, బొడ్మెట్పల్లి వైపు నుంచి టేక్మాల్ వెళ్తున్న కారు (టీ స్ 35 హెచ్, 07 31) బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టేక్మాల్ పోలీసులు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం



నవతెలంగాణ- చేగుంట

గ్రామ ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా వారి సమస్యలకు వెన్నంటి ఉంటానని స్థానిక సర్పంచి బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ అన్నారు. చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో ఇటీవల కొత్త పెంటవ్వ మరణించింది. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి దశదినకర్మకు 50 కేజీల బియ్యం, కొంత నగదు ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామంలో చిన్న పెద్ద ,కులమత ,లింగ వర్ణ ,భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఇంటికి ఏ ఆపద వచ్చినా సాయం చేస్తానని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో చేగుంట గ్రామనికి చెందిన కమ్మరి అమర్నాథ్ అన్న కమ్మరి రమేష్‌కు రూ, రూ. 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసినరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు, ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ పరమేష్,చందాయి పేట ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్ టోర్నమెంట్



నవతెలంగాణ- చేగుంట

గత మూడు రోజులు జరిగిన మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్లో విజేతలకు బుధవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు ప్రధానం చేశారు. వాలీబాల్ లో వడియారం జట్టు మొదటి స్థానం సాధించగా ఇబ్రహీంపూర్ జట్టు రెండవ స్థానం సాధించింది. అలాగే కబడ్డీలో సోమల నాయక్ తండ స్థానం సాధించగా, రెడ్డిపల్లి జట్టు రెండో స్థానం సాధించింది. 100 మీటర్ల రన్నింగ్‌లో యశ్వంత్ మొదటి స్థానం సాధించగా శ్రీనివాస్ రెండవ స్థానం సాధించాడు. 400 మీటర్ల రన్నింగ్‌లో శశాంక్ మొదటి స్థానం సాధించగా శ్రీకాంత్ రెండవ స్థానం సాధించాడు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద మేరీ, సువర్ణ పీడీలు మంజులత, గోవర్ధన్, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి




- కల్వకుంట్ల వంశీధర్ రావు

నవతెలంగాణ-చిన్నకోడూరు

ఉచిత కంప్యూటర్ శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని కేఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో కేఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందించనున్న "ఉచిత కంప్యూటర్ శిక్షణ" కార్యక్రమాన్ని బుధవారం ఆ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావుమ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురి విద్యార్థులకు అడ్మిషన్లు అందజేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో వంశీధర్ రావు మాట్లాడుతూ గత కొన్నియేండ్లుగా తాము కేఆర్ఆర్ ఫౌండేషన్ పేరిట పలు సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. నిరుపేద యువతకు ఉద్యోగాలు పొందడానికి అవసరమైన శిక్షణను అందించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. అందులో భాగంగానే చిన్నకోడూరు మండల కేంద్రంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంను ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ఈ కేంద్రంలో రోజుకు రెండు బ్యాచ్ లకు శిక్షణ అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమానికి కూడా మంచి ఆదరణ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మట్టల శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సాయన్న గౌడ్, కాముని హరి, రమేష్, శ్రీనివాస్, ప్రభాకర్, చిన్న, సురేందర్, ఎజాస్, పాషా, వెంకట్, రాజిరెడ్డి, ప్రభాకర్ గౌడ్, భాస్కర్, జగదీష్, మదూరి వెంకటేష్, సతీష్, రతేందర్, రాజేష్, అఖిల్, రంజిత్, గిరి, సురేష్, అశోక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వెంకటేశ్వర బిపిఈ డి కాలేజ్ మైదానంలో ఈ నెల 15న ప్రారంభమైన 'మండల స్థాయి సీఎం కప్-2023 క్రీడా పోటీలు" బుధవారంతో ముగిశాయి. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులకు మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. విజేతలను జిల్లాస్థాయి పోటీలకు పంపనున్నారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో జిల్లాస్థాయి పోటీల్లో దుబ్బాక ఖ్యాతిని మరింత పెంచేలా కృషి చేయాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, తహశీల్దార్ సలీంమియా, ఎంపిడివో భాస్కర శర్మ,ఎంఈఓ ప్రభుదాస్,ఎంపిఒ నరేందర్ రెడ్డి, ఆయా పాఠశాలల పిఇటి లు, పలువురు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలు

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్: క్రీడాకారులను ప్రోత్సహించి వారిలో దాగి ఉన్న క్రీడలను వెలికి తీసేందుకే సీఎం కప్ 2023 పోటీలని ప్రజ్ఞాపూర్ పాఠశాలలో ఎంపీపీ దాసరి అమరావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం సీఎం కప్ క్రీడల ముగింపు సందర్భంగా ప్రజ్ఞాపూర్ పాఠశాల లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో క్రీడాకారులకు జాతీయ స్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం దేహదారుఢ్యాం, మేధాశక్తి పెంపొందుతుందన్నారు. క్రీడాకారులు చక్కటి ప్రతిభను క్రీడల్లో కనబరిచి విజయకేతనం ఎగురవేసేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాములో మున్సిపల్ చైర్మన్ ఎన్. సి రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయోద్దీన్, ఎంపీడీవో మచ్చేందర్, తహసిల్దార్ బాలరాజు, భారస మండల అధ్యక్షుడు బెండే మధు, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు అర్చన శివకుమార్, బాలమని, బీఆర్ఎస్ నాయకులు గొడుగు స్వామి, రమేష్ గౌడ్, పిఈటి లు రాజిరెడ్డి, నరేశ్, గోవర్ధన్, కన్న యాదవ్, శ్రీనివాస్ చారి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

- ప్రతి గ్రామంలో క్రీడలపై ప్రోత్సాహం అందిస్తాం
- కేంద్రంలోని మోధీ ప్రభుత్వం బేచో ఇండియా కార్యక్రమాన్ని చేపట్టింది
- రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

యువతను క్రీడలపై ఆసక్తిని పెంచి వారిని స్వయం ఉపాది వైపు మల్లించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న సీఎంకప్ క్రీడల ముగింపు కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రీడలలో పాల్గొని మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి కబడ్డీ, వాలీబాల్ క్రీడలలో విన్నర్, రన్నర్‌లుగా నిలిచిన క్రీడాకారులకు బహుమలతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల క్రితం రాష్ట్రం ఎలా ఉండేదో ఇప్పుడు ఎలా ఉందో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందింతో యువకులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని మోదీ ప్రభుత్వం ఈనాడు బేచో ఇండియా కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో కాళేశ్వరంలాంటి రైతు ఉపయోగకర పథకాలను తీసుకువచ్చి ఆదుకుంటున్నట్లు తెలిపారు. మనోహరాబాద్ మండలంలోని ప్రతి గ్రామానికి పరిశ్రమలను దత్తత ఇస్తామని వాటి సీఎస్ఆర్ నిధులతో యువతకు ప్రాధాన్యతనిస్తూ వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి కార్యక్రమాలను చేపడతామన్నారు. కర్నాటకలో కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చినప్పటికి మూడు రోజులు గడుస్తున్నా కనీసం ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించే పరిస్థితిలో లేదన్నారు. అనంతరం గ్రామపంచాయతీలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించే విదంగా రోడ్లను ఊడ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, నవీన్‌పంతులు, మన్నె ధర్మేందర్, శ్రీహరిగౌడ్, తహశీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, దశరథ, వెంకట్‌గౌడ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.

శానిటేషన్ డ్రైవ్ పేరుతో అదనపు పనులు చేయించడం అన్యాయం

- సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మికసంఘం కార్యదర్శి ఆసిఫ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఒకవైపు రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఎండలో అవసరమైతే బయటకు రావద్దంటూ ప్రభుత్వం నుంచి హెచ్చరికలు వస్తున్న తరుణంలో మండుటెండలో కూడా పంచాయితీ కార్మికులతో శానిటేషన్ డ్రైవ్ పేరుతో అదనపు పనులను చేయించడం అన్యాయమని సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు. బుధవారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని పంచాయితీ కార్మికులతో కలిసి ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు ఎండలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. అయినప్పటికి అదే ఎండలో శానిటేషన్ డ్రైవ్ పేరుతో అదనంగా పనులు చేయించడం ఎంతవరకు సమంజసమన్నారు. వేసవి కాలం పూర్తయ్యే వరకు పంచాయితీ కార్మికులతో ఉదయం 11 గంటలలోపే పనులను చేయించాలని తెలిపారు. గ్రామంలో మురికి కాలువలను శుభ్రంచేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్నాము కానీ తమకు వేతనాలు మాత్రం మూడు నెలల కొకసారి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ప్రతి నెలా 5వ తేదీలోపల వేతనాలను ఇచ్చేవిదంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల సబ్బులు, నూనెలు, అందజేయాలని కోరారు. గ్రామపంచాయతీలో ప్రతి రోజు చెత్త సేకరణకు వెలుతున్న ట్రాక్టర్ డ్రైవర్‌కు గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి షరతులు లేకుండా లైసెన్స్‌లు ఇవ్వాలని అలాగే రెండు జతల యూనిఫాంలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు స్వామి, అంజయ్య, రమేష్, యాదగిరి, భిక్షపతి, బాలమని, శోభ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటను రెవెన్యూ డివిజన్ చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

రామాయంపేటను రెవెన్యూ డివిజన్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి పిలుపుమేరకు నిజాంపేట మండల కేంద్రం నుంచి దాదాపు 1500 మంది ర్యాలీగా ఆటోలు, కార్లు, బస్సులలో రామాయంపేట బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బక్కన్న గారి లింగమ్ గౌడ్ మాట్లాడుతూ రామాయంపేటను రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని బుధవారం రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రామాయంపేటను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని గతంలో మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారని నేటికీ రెవెన్యూ డివిజన్ ప్రకటించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి నిర్లక్ష్యం మూలంగానే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం లేదని ఆయన వాపోయారు. దాదాపు 55 రోజుల నుంచి రామయంపేటలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి స్పందించకపోవడం ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి స్పందించి వెంటనే రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ నిజాంపేట పట్టణ అధ్యక్షుడు ఎండి నర్సిరుద్దీన్, కల్వకుంట మాజీ పిఎసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటాపూర్ మధుసూదన్ రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి, చింతల స్వామి, బీసీ సెల్ అధ్యక్షులు ఆకుల బాలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రాజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమావత్ వినోద్, నారా గౌడ్, విట్టల్ ,నస్కల్ హబీబ్, సులేమాన్ జీడి భూమా గౌడ్, జాల రవి , దుబాసి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

- మండల ప్రత్యేక అధికారి



నవతెలంగాణ- చేగుంట

ప్రతి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జయరాజ్ అన్నారు. చేగుంట మండలం ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక ఎంపీడీవో ఆనందమేరి, సర్పంచ్ నీరుడి సత్తమ్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం కంటి పరికరాలను పరిశీలించి, డాక్టర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు, కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తుందని, ప్రభుత్వమే కంటి పరీక్షలు నిర్వహించి, కళ్ళ అద్దాలను అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, మందులు కూడా ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద మేరీ, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఆశా వర్కర్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి కాహిలి సంతోష్ , వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండలంలోని శేరిపల్లీ గ్రామంలో మున్నూరుకాపు సంఘ భవనానికి రూ.5 లక్షల ప్రొసీడింగ్ కాపీని శేరిపల్లీ గ్రామ సర్పంచ్ చేప్యాల మల్లేశం మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు బోయిని రమేష్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సహకారంతో సిడిపి నిధుల ద్వారా సంఘం భవనానికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేయడం జరింగిందన్నారు. ప్రొసీడింగ్స్ కాపీని సంఘం అధ్యక్షునికి అందజేయడం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. తాము గ్రామాభ్రివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని, ఇంకా అభివృధి పనులు చేపడతామన్నారు. గ్రామ అభివృధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, సంఘం అధ్యక్షుడితో పాటు, గ్రామ ఉపసర్పంచ్ భాగ్యలక్ష్మిరమేష్, సెక్రటరీ నాగరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ జే. రమేష్, వార్డుమెంబెర్లు నాగరాజు, సత్యనారాయణ, రాములు, నర్సింలుపాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా విజేతలకు బహుమతులు



నవతెలంగాణ-వెల్దుర్తి

గత మూడు రోజులుగా కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మాసాయిపేట మండల పరిధిలో హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన పోటీల్లో కబడ్డీ వాలీబాల్ హై జంప్, లాంగ్ జంప్ 100 మీటర్స్ రన్నింగ్ 200 మీటర్స్ రన్నింగ్ డిస్కస్ త్రో వంటి పోటీలు నిర్వహించారు. అందులో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను మెమెంటో లను బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ స్థానిక సర్పంచి ఆముద భాగ్యలక్ష్మి ఆంజనేయులు ఆధ్వర్యంలో మెమెంటోలను బహుకరించారు. అనంతరం వారు మాటాడుతూ గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన వారు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో కూడా పాల్గొనాలని సూచించారు. జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి రూ. 10 వేల నజరానా ప్రకటిస్తున్నట్లు ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల క్రీడా కారులు ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమానికి. బుధవారం ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్యఅతిథి హాజరై క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు . మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 22. 23 .24 తేదీల్లో మెదక్‌లో జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, జెడ్పీటీసీ బబ్యా నాయక్ ,వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు , టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగచంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబల బిక్షపతి, పెద్ద చింతకుంట సర్పంచ్ శివకుమార్ తదితరులు ఉన్నారు..

ముగిసిన సీఎం కప్ క్రీడలు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ ఆధ్వర్యంలో 15వ తేదీ నుంచి ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు బుధవారం ముగిసాయి. ఈ సందర్భంగా క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. సీఎం కప్ 2023లో భాగంగా నిర్వహించిన వాలీబాల్ ఆటలో మొదటి బహుమతి వల్లూరు గ్రామానికి చెందిన జట్టు గెలుపొందింది. కబడ్డీలో నర్సంపల్లి పెద్దతండ, ఖో ఖోలో నార్సింగి జట్టులు గెలిచాయి. అథ్లెటిక్స్, షాట్ పుట్‌లో నర్సంపల్లి పెద్దతండ, లాంగ్ జంప్ లో నార్సింగి. 100 మీటర్ల రన్నింగ్‌లో నార్సంపల్లి పెద్ద తండా కు చెందిన జగన్, 400 మీటర్ల రన్నింగ్‌లో నార్సింగి పట్టణానికి చెందిన పోచమ్మల మల్లేశం, 150 మీటర్ల రన్నింగ్ లో పూజ (నార్సింగి). 400 మీటర్ల రన్నింగ్‌లో సంగీత (జప్తి శివునూర్)లు గెలుచుకున్నారు. విజేతలకు ఎంపీపీ చేతుల మీదుగా బహుమతులను, సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చందం సబిత నార్సింగిలో గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న సీఎం కప్‌లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఎంపిపి మాట్లాడుతూ క్రీడాకారులు మంచి నైపుణ్యతను కలిగి ఉండాలని, ఓడిన వారు కృంగి పోకూడదన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమన్నారు. యువకులు క్రీడలలో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉంటాయన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారు జిల్లా స్థాయిలో ఎన్నిక అయినట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో గెలిచినట్టుగానే జిల్లా స్థాయిలో గెలిచి మండలానికి మంచి పేరును తేవాలని, జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిందం సబితా రవీందర్‌తో పాటు వైస్ ఎంపీపీ సుజాతా శంకర్, ఎంపీటీసీ సత్యనారాయణ, వల్లూరు గ్రామ సర్పంచ్ ఆనందాస్ మహేశ్వరి, నర్సంపల్లి పెద్ద తండా సర్పంచ్ క్షత్రియ నాయక్, ఎంపీఓ సతీష్, ఎస్ఎంసి చైర్మన్ ఎండి బాఖర్, పిఈటి శ్రీధర్ రెడ్డి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- వ్యవసాయ అధికారి రాజశేఖర్



నవతెలంగాణ-వెల్దుర్తి


రైతుల ప్రయోజనాలను కాపాడమే ప్రధాన లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలను రైతులకు సకాలంలో అందజేయాలని వ్యవసాయ అధికారి రాజశేఖర్ అన్నారు. బుధవారం మాసాయిపేట మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపును చేగుంట ఎస్సై ప్రకాష్ గౌడ్‌తో కలిసి తనిఖీలు నిర్వహించారు నకిలీ విత్తనాల కాలం చెల్లిన విత్తనాలను రైతులకు అమ్మితే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాలతో వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలతో నాణ్యమైన ఎరువులు విత్తనాలు సమయానికి అందించాలన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నుంచి దిగుమతి చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వానకాలం పంటల సాగుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలాగా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. నకిలీ నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో పూసల రామదాసు (45) అనారోగ్య కారణాలవల్ల అకస్మాత్తుగా చనిపోయాడు. ఈ విషయం నిజాంపేట మండలం జడ్పిటిసి పంజ విజయ్ కుమార్‌కు తెలిసిన వెంటనే ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని అతని స్నేహితుల ద్వారా మృతుడి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షులు జాల పోచయ్య. ఎంఆర్పిఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేశం గౌడ్ తాడెం శ్రీకాంత్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు టంకరి లక్ష్మణ్, దేవుని రాజు మాజీ ఎంపీటీసీ తమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలు మగ్గం శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



మహిళలు మగ్గం శిక్షణ పూర్తి చేసుకొని వ్యాపార అభివృద్ధిలో పురోగతి సాధించాలని సర్పంచ్ బత్తిని సాయిలు అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్‌లో దేశపాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు 30 రోజుల మగ్గం శిక్షణ తరగతులను పోతారం ఎస్ సర్పంచ్ సాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు మగ్గం శిక్షణ పొంది జీవితంలో తమ కుటుంబానికి అండగా నిలవాలన్నారు. మహిళలు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య, ఫౌండేషన్ నిర్వాహకులు మునేష్ భాస్కర్, శిక్షణ ట్రైనర్ స్వప్న, రజితా,సుష్మా మమతా తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తరలింపును అరికట్టండి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అక్రమమట్టి తరలింపులో అరికట్టాలని ముట్రాజ్ పల్లి మాజీ ఉప సర్పంచ్ జహీరుద్దీన్ అన్నారు. బుధవారం సంగపూర్ లోని చింతలచెరువు నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో స్థానిక ఆర్డీఓ విజయేందర్ రెడ్డికి మట్టిని తరలింపు ఆపాలని విజ్ఞప్తి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టిని తరలిస్తున్న ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన అధికారులు అడిగారు. మట్టి తలలింపు తో చెరువు గండిపడుతుందని దీంతో రైతులకు ప్రజలకు ముప్పు కలుగుతుందని అధికారులు ఎందుకు గమనించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా మట్టి తరలింపు ఆపాలని అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే చెరువులన్నీ అన్యాయకర్తమవుతున్నాయని ఆయన ఆవేద చెందారు.

వైద్యరంగంలో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ

నవతెలంగాణ-మర్కుక్



తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే వైద్యరంగంలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, "కంటి వెలుగు" పథకంతో మరోసారి దేశానికి తలమానికమైందని ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్‌లు అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో బుధవారం రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు గ్రామ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు, బీఆర్ఎస్ సీనియర్ తుమ్మల కనకయ్య, ఉపసర్పంచ్ కానమైన రాజుతో కలసి ప్రారంభించి మాట్లాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ నిర్ణయాలు ఉంటాయన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకొని పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంధత్వాన్ని దూరం చేయడమే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ప్రజలందరూ కంటి వెలుగు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఆశాజ్యోతి, ఆప్తామాలిస్ట్ భరత్, డీఈవో గణేష్, పంచాయతి కార్యదర్శి మహేందర్ రెడ్డి, ఎస్ఎంలు సువర్ణ, ఆశావర్కర్లు నవనీత, జి.కవిత, పి.లక్ష్మీ, హరిత, బీఆర్ఎస్ గ్రామాధ్యకులు గోగు పెంటయ్య రైతు బంధు సమితి గ్రామ కో ఆర్డినేట్ గోగు మల్లేశం, నాయకులు బచ్చలి జహంగీర్, శ్రీనివాస్, ప్రవీణ్,ఎల్క మల్లేశం, తదితరులున్నారు.

రైతుకు ఆర్థిక సాయం అందించిన కౌన్సిలర్ బాలమణి

నవతెలంగాణ-గజ్వేల్



పేద రైతులను తన వార్డులో అన్ని విధాల ఆదుకుంటామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ రెండో వార్డు కౌన్సిలర్ బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం వార్డులో రాజిరెడ్డి పల్లికి చెందిన బింగి కనకయ్యకు చెందిన పశువు విద్యుత్‌షాక్‌తో చనిపోయింది. దీంతో వ్యవసాయానికి అష్ట కష్టాలు పడుతున్న విషయాన్ని గమనించిన స్థానిక కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి ముందుకు వచ్చి ఆ రైతుకు రూ.40 వేలను ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు బిడ్డను కాబట్టి రైతు సమస్యలు తెలుసునని ఒక పశువులు కోల్పోతే ఆ రైతు పరిస్థితి ఏమిటో తనకు తెలుసన్నారు. అదే దృష్టితో రైతుకు సాయం చేశానని ఆమె చెప్పారు. రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషితో ముందుకు వెళ్లాలని ఆలోచన చేస్తున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

19న జిల్లా అథ్లెటిక్స్ సీనియర్ క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉదయం 8 గంటలకుకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్త్రీ, పురుషులకు వేరువేరుగా 400 ,1500, 3000, 5000మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, అంశాలలో ఎంపికలు ఉంటాయని సంగం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల వెంకట స్వామి గౌడ్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25, 26తేదీలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటారని, ఈ ఎంపికలలో 18 సంవత్సరాలు దాటిన స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు. ఆసక్తిగలవారు పుట్టిన ధ్రువ పత్రం, ఎస్ ఎస్ సి మెమో తీసుకొని హాజరుకావాలని, పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ల 9704661898, 7893506023 సంప్రదించాలని కోరారు.

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

- వైస్ ఎంపీపీ సతీమణి బాసిరెడ్డి సౌమ్య శ్రీకాంత్ రెడ్డి.



నవతెలంగాణ-తొగుట

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాల ని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సతీమణి సౌమ్య అబి.ప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని కాన్గల్ గ్రామంలో అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ మాస్టర్ ఆసియా 25 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చారు. వారికి కుట్టు మిషన్ అవసరమని తెలియడంతో మానవతా దృక్పథంతో ఆలోచించి దాదాపు రూ.1.80 లక్షల వ్యయంతో 25 మంది మహిళలకు 25 కుట్టు మిషన్‌లను వారికి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్నారు. స్వంత గ్రామంలో మహిళ లు కుట్టు మిషన్ ద్వారా స్వయం ఉపాధి పనితో ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఇలాంటి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు వైస్ ఎంపీపీ దంపతులను సన్మానించారు. తమకు కుట్టు మిషన్‌లు అందించిన బాసిరెడ్డి సౌమ్య శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవ రెడ్డి గారి ప్రేమల చంద్రారెడ్డి, ఎఎంసి చైర్మన్ దోమల కొమురయ్య,బీఆర్ఎస్ నాయకులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలలో గెలుపు ఓటములు సహజం

- ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

డబుల్ ఇంజన్ సర్కారు బీజేపీ పాలిత రాష్ట్రంలో జరగని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరుగుతుందని, విజన్ ఉన్న నాయకుడు తెలంగాణ సీఎం కేసీఆర్ అని మెదక్ ఎమ్మెల్సీ డా. వంటేరు యాదవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో సిఎం కప్ 2023 క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ ,బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, ఏపీడీ కౌసల్యాదేవితో కలిసి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో ప్రభుత్వం 28 ఎకరాలలో స్పోర్ట్స్ హబ్ త్వరలో నిర్మించనుందన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడలను ప్రశాంత వాతావరణంలో స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు, క్రమశిక్షణ అలవరుస్తుందన్నారు. క్రీడాకారులకు ప్రోత్సహకంగా మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు కర్ణాకర్ రెడ్డిలు క్రీడాకారులు జిల్లా స్థాయిలో రాణిస్తే రూ.20 వేల నగదు, రాష్ట్ర స్థాయిలో రాణిస్తే రూ. 40 వేల నగదు పురస్కారం అందజేస్తామని హామీనిచ్చారు. అనంతరం క్రీడకారులను ప్రోత్సహిస్తున్న కోచ్‌లు కైరంకొండ సంతోష్, ప్రవీణ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, శివారు వెంకటపూర్ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు, కోండపోశమ్మ ఆలయ డైరెక్టర్ మాదవరెడ్డి, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి, వార్డు సభ్యులు బాపురెడ్డి, క్రీడాకారులు, తదితరులున్నారు.

వివోఏలకు కనీస వేతనం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం

- మహిళా సంఘాల అభివృద్ధి కోసం వివోఏలు అవసరం
- వివోఏలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న అధికారులు
- కనీస వేతనం రూ.26 వేలు అందించాలంటున్న వివోఏలు
- ఏళ్ల తరబడి పని చేసినా వేతనం పెంచని తెలంగాణ ప్రభుత్వం





నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా అభివృద్ధి మహిళా సంఘాలతోనే సాధ్యమవుతుంది. మహిళల చదువు ప్రతి ఇంటింటికి వెలుగు నిస్తుంది. నిరుపేద మహిళల అభివృద్ధి కోసం మహిళా చిన్న సంఘాలు ద్వారా ఎన్నో కుటుంబాలు అభివృద్ధి చెందుతున్నాయి. ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తూ మహిళల అభివృద్ధి కోసం ఎన్నో రకాలుగా రుణాలు మహిళలకు అందిస్తుంది. మహిళకు బ్యాంకు ద్వారా, శ్రీనిధి ద్వారా మండల సమైక్య ద్వారా రకరకాల రుణాలను మహిళా సంఘాలకు అందిస్తూ మహిళల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి జరుగుతుంది. గ్రామాల్లో చిన్న సంఘాల ఆధ్వర్యంలో 2002 సంవత్సరంలో వెలుగు గ్రామఖ్య సంఘం అనే పదంతో మహిళా సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం నుంచి నేడు తెలంగాణ రాష్ట్ర ఏర్పడినంత వరకు మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ఎంతగానో కృషి జరుగుతుంది. సిద్దిపేట జిల్లాలో 23 మండలాలకుగాను 724 వివోలను ఏర్పాటు చేశారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం గ్రామాల్లో వివోఏలు ఎంతగానో కృషి చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న మహిళా సంఘాలకుగాను ప్రతి గ్రామ సంఘానికి ఒక వివోఏ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నేడు ప్రభుత్వం వివోఏలకు కనీస వేతనం ఇవ్వకుండా వారితో మహిళా సంఘాల అభివృద్ధి కోసం వెట్టిచాకిరి చేయించుకుంటుంది. రాత్రింభవళ్లు మహిళల సంఘాల అభివృద్ధి కోసం గ్రామాల్లో వివోఏలు ఎడతెరిపి లేకుండా గ్రామ సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ ఉంటారు. వారికి మాత్రం ప్రభుత్వం ప్రతి నెల రూ.1000 నుంచి రూ.3900 వరకు ఇస్తూ చేతులు దులిపేసుకుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల అభివృద్ధి కోసం పని చేస్తున్న కొంతమంది పూట గడవక ఆత్మహత్య చేసుకున్న పరిస్థితులు ఎన్నో నెలకొన్నాయి. వివోఎలా సమస్యలను తీర్చాలంటూ గత నెల రోజుల నుంచి వివోఏలు రోడ్డుపైకి వచ్చి నిరసన సమ్మె చేపడుతున్నా, నేటికీ ప్రభుత్వం స్పందించడంలో పూర్తిగా విఫలమైంది. తమ డిమాండ్లను పరిష్కారం చేయాలని వివోఏలు రోడ్డెక్కారు. వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇస్తూ ప్రమాదవశాత్తు మరణించిన వివో ఏళ్లకు రూ.10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. వివోఏలకు వారిని సెర్ప్ ఉద్యోగాలుగా గుర్తించి వారికి ప్రభుత్వమే ఐడి కార్డు అందించాలన్నారు. అర్హులైన విఓఏలను సీసీలుగా ప్రమోషన్ అందించాలని కోరుతున్నారు.

మహిళల అభివృద్ధికోసం పని చేస్తున్నాం

గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో మహిళలు అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం. ప్రతిరోజు మహిళలకు బ్యాంకు రుణాలు, శ్రీనిధి రుణాల వంటివి ఎన్నో పనులు చేస్తున్నాము. మహిళల పొదుపులు, అప్పులు అందిస్తున్నాం. రాత్రి పగలు అనే తేడా లేకుండా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. కానీ మాకు జీతాలు ఇవ్వడంలో ప్రభుత్వం మొండి చేయి చూపిస్తుంది. వెంటనే ప్రభుత్వం మాకు కనీస వేతనం అమలు చేయాలి.

– మన్నే లక్ష్మి, గజ్వేల్ వివోఏ

20 ఏళ్లుగా పనిచేస్తున్న



2002 సంవత్సరం నుంచి నేను వివోఏ గా పని చేస్తున్నాను. కనీసం వేతనం ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుంది. నేను మహిళా సంఘాల నిర్మాణానికి రూ.500 ల నుంచి రూ.3900 లు వరకు జీతం తీసుకుంటూ గ్రామంలో పనిచేస్తున్నాను నాకు సరి పడా జీతం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము. నిత్యావసర సరుకులు ధరలు కనుగుణంగా మాకు తప్పనిసరిగా కనీస వేతనం రూ.26 వేలు అందించాలి.

– నిఖిత, వివోఏ మిరుదొడ్డి

వీవోఏల పట్ల మొండివైఖరి సరికాదు

రాష్ట్ర ప్రభుత్వం వివోఏల పట్ల మొండి వైఖరిని ప్రదర్శించడం సరికాదు. ఎన్నికల్లో మహిళల ఓట్లు కావాలని ఎన్నో ప్రచారాలు చేస్తుంటారు. గెలుపొందిన తర్వాత కనీసం మహిళలను పట్టించుకోవడం లేదు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పావులా వడ్డీ వంటివి అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. నిరంతరం మహిళా సంఘాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న వివోఏలకు కనీస వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం మొండివైఖరి చేయడం సరికాదు. ఏళ్ల తరబడి గ్రామాల్లో మహిళల అభివృద్ధి కోసం పనిచేస్తున్నా ప్రతిరోజు కనీసం వంద రూపాయల కూడా ఇవ్వని దుస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వానిది. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి.



– గోపాల స్వామి, సీఐటీయూ సిద్దిపేట జిల్లా కార్యదర్శి

సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో స్పందన లేదు

గత 26 రోజుల నుంచి వివోఏలు సమ్మె చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదు. మహిళా సంఘాల అభివృద్ధి విఓఏ తోనే సాధ్యమవుతుంది. రోజుల తరబడి రోడ్డు ఎక్కినా, కనీసం సమ్మె ఎందుకు చేస్తున్నారు అని అడిగిన దాఖలాలు లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్పందించి వివోఏలకు ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు అందించాలి. మరణించిన వివోఏలకు ప్రభుత్వం రూ.10 లక్షలను వెంటనే అందించేలా ప్రభుత్వం కృషి చేయాలి.



–ఎల్లయ్య గజ్వేల్ సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు



ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని నందారం స్టేజ్ వద్ద ట్రాక్టర్ బైకును ఢీకొట్టిన ఘటనలో బాలుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమాజి తండాకు చెందిన భూనిర్వాసితుడు ధరావత్ రాజు నందారం స్టేజి నుంచి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ గట్టిగా ఢీకొట్టడంతో వెనక కూర్చున్న ఆయన కుమారుడు ధరావత్ తరుణ్ (12) కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అయితే రోడ్డు పక్కనే నిర్వాసితులు బోరు వేస్తుండడంతో ఆ బోర్ నుంచి వచ్చిన దుమ్ము వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ఈ ఘటన జరిగిందని స్థానికులు అంటున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై తాండ్ర వివేక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసు పత్రికి పంపి, వివరాలు తెలుసుకొని కేసు నమో దు చేసినట్టు తెలుస్తోంది.



రైతు శ్రేయస్సు కోరే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలోని బంగ్లా వెంకటపూర్ , శ్రీగిరిపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం పండించిన వరి పంటను దళారులకు అమ్మి మోసపోకుండా ఉండడానికి తెలంగాణ ప్రభుత్వం ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు.ఈ కొనుగోలు కేంద్రాలు రైతులకు మద్దతు ధర రూ.2060 చెల్లించడం జరుగుతుందని అన్నారు. త్వరగా ఐకెపి నిర్వాహకులు పంట కొనుగోలు చేసి,రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రైతులకు ఎవరికి ఇబ్బందులు వచ్చిన తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అమరావతి, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు చెరుకు చంద్రమోహన్ రెడ్డి, సర్పంచ్ బాపి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, ఏపిఎం యాదగిరి, బూరాన్, సాజిద్, రవీందర్ గౌడ్, బాల్ రాజు, సత్యన్నారాయణ, వెంకట్ యాదవ్ వార్డు సభ్యులు, ఐకేపీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళపై యువకుడి లైంగికదాడి

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కట్కూరు గ్రామంలో ఓ మహిళపై యువకుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపుతోంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై గ్రామస్తులు అందించిన సమాచారం ప్రకారం కట్కూరు గ్రామానికి చెందిన మహిళా (50) హుస్నాబాద్‌లో అదే గ్రామానికి చెందిన కొమ్ముల బాబు(35)అనే యువకుడి బైక్ ఎక్కి ఇంటికి వస్తోంది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న ఆ యువకుడు గ్రామ సమీపం వద్దకు రాగానే, చెట్ల పొదల వద్ద బైక్‌ను ఆపి ఆమెను అందులోకి బలవంతంగా లాక్కెళ్ళి లైంగిక దాడి చేసినట్టు తెలుస్తోంది. ఆ తర్వాత ఆమెను అక్కడే వదిలేసి యువకుడు పారిపోయాడని అంటున్నారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

గెలుపోటములు సహజం



- ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్

నవతెలంగాణ-రాయపోల్

క్రీడలలో గెలుపోటములు సహజమని, ఆడిన ప్రతి జట్టు గెలవలేదని గెలిచిన జట్టు అహంకారంతో, ఓడిన జట్టు నిరుత్సాహంతో కృంగిపోకూడదని రాయపోల్ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. బుధవారం గత మూడు రోజులుగా నిర్వహించిన సీఎం కప్ పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జట్లు, క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని మండలానికి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే వాలీబాల్, కబడ్డీ,ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడలలో ప్రథమ, ద్వితీయ స్థానంలో గెలుపొందిన జట్లకు, క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలీఫ్, ఏపిఎం దుర్గాప్రసాద్, సీసీ కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కనకయ్య, జాతీయ క్రీడాకారుడు స్వామి, సీనియర్ క్రీడాకారులు సరేష్, పరశురాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు గుండె ఎల్లమ్మ పాముకాటుతో మృతి చెందారు. బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండె రాజు, గుండె ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ గుండె చంద్రయ్య గుండె ప్రభాకర్, ఎర్ర కిష్టయ్య, చింతల వేణు,నాగపూరి రవి, చింతల శ్రీనివాస్, డబ్బ వెంకటయ్య, గుండె మల్లయ్య,యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉండాలి

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఎంపిపి మాలోతు లక్ష్మీబిలు నాయక్, జడ్పీటిసి భూక్య మంగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు. పరిశుభ్రతే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకర్, సర్పంచ్ జిల్లెల అశోక్ రెడ్డి, ఎంపిటిసి భూపతి సుదేష్ణ, మండల పర్యవేక్షకులు మల్లేశం, ఉప సర్పంచ్ బొల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు రాజు, పంచాయతీ కార్యదర్శి మోహన్, గ్రామ ఆరోగ్య సిబ్బంది స్వరూప, రాధిక, రేణుక, అంగన్వాడి టీచర్లు అరుణ, రవళి, యువతి, యువకులు, ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి వార్డులో రియూజ్, రెడ్యూజ్, రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) కేంద్రాలు

- మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రతి వార్డులో రియూజ్, రెడ్యూజ్, రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు. కమిషనర్ పురపాలక సంఘంలోని అన్ని విభాగాల సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షెహర్ లో భాగంగా 20న పట్టణంలోని 43 వార్డులలో రియూజ్, రెడ్యూజ్, రీసైకిల్ కేంద్రాలను వార్డు కౌన్సిలర్ చేతుల మీదుగా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కేంద్రాలు 20 నుంచి జూన్ 5 వరకు 15 రోజులు ఉంటాయని, వాటి బాధ్యత వార్డుకు సంబంధించిన వార్డు ఆఫీసర్, ఆర్‌పిలదేనని అన్నారు. ఈ కేంద్రాలకు వార్డులలోని ప్రజలు ఇంట్లో ఉన్న పాత సామాన్లు, బట్టలు, పుస్తకాలు, సీసాలు, కాగితాలు మొదలైనవి బయట పడేయకుండా రియూజ్, రెడ్యూజ్, రీసైకిల్ కేంద్రాలకు తరలించటమేనన్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కేంద్రాలకు వచ్చే వారి వివరాలు వారు తీసుకువచ్చే పాత వస్తువులు ఏవైనా సరే వాటి వివరాలు ఒక రిజిస్టర్‌లో వార్డు ఆఫీసర్‌లు నమోదు చేసుకోవాలన్నారు. అలా నమోదు చేసుకున్న వివరాలు ప్రతిరోజూ సాయంత్రం స్వచ్ఛత పోర్టల్, మేరీ లైఫ్ పోర్టల్‌లో ప్రతి రోజు అప్డేట్ చేయాలన్నారు. అనంతరం శానిటరీ ఇన్స్పెక్టర్‌లతో, జవాన్‌లతో సమావేశం నిర్వహించారు. పట్టణంలో సిల్టేషన్ పనులపై సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా కూడా వార్డులలో మురికి కాలువలలో సిల్ట్ ఉండటానికి వీలు లేదని , పట్టణంలో ఎక్కడ అపరిశుభ్రంగా ఉండటానికి వీలు లేదని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు నగదు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ 2023 క్రీడల విజేతలకు నగదు బహుమతిని అందజేశారు. వాలీబాల్‌లో మొదటి స్థానంలో నిలిచిన శివారు వెంకటాపూర్ జట్టుకు, కబడ్డీలో మొదటి స్థానంలో నిలిచిన బావానందపూర్ జట్లకు ఎంపీటీసీ తుమ్మల లక్ష్మీ నర్సమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ఇరు జట్లకు రూ.5 వేల చొప్పున నగదును ప్రదానం చేశారు. క్రీడకారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు, గోగు మల్లేశం, బచ్చల జహంగీర్, స్వామి, తదితరులున్నారు

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొడ్డు నర్సింలు, ఎంపీటీసీ కంకణాల నర్సింలు కోరారు. బుధవారం మండలంలోని చందాపూర్ గ్రామంలో కంటి వెలుగు 2 శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. పరీక్షల అనంతరం దగ్గరి చూపు కోసం వెంటనే అద్దాలు, మందులు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. దూరం చూపు, రెండు రకాల అద్దాల కోసం ఆర్డర్ చేసి వచ్చిన తరువాత లబ్ధిదారులకు అందిస్తారని తెలిపారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారికి శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్, పిహెచ్సీ వైద్యులు రాదా కిషన్, వైద్య శిబిరం డాక్టర్ కిరణ్ కుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, ఉప సర్పంచ్ చంద్రం, హెల్త్ సూపర్వైజర్ శ్యామల, ఎంపీవో చందన, ఆత్మకమిటీ డైరెక్టర్ నర్సెట్టి మల్లేశం, కార్యదర్శి నర్సింగరావు, నాయకులు ఎం చంద్రారెడ్డి, మంగ నర్సింలు, సుభాష్, ఏఎన్ఎం సుజాత, ఆశా కార్యకర్తలు రాజకళ, భాగ్యలక్ష్మి, వినోద, యాదమ్మ, పద్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వివోఎలను ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-కొండపాక



వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాటోజు రవీంద్ర చారి,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య లు డిమాండ్ చేశారు. బుధవారం రోజున వివోఏలు వంటావార్పు చేస్తూ నిరసన తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాటోజు రవీంద్ర చారి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్యలు వివోఏలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్, తదితర సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ వివోఏలకు కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలన్నారు. గ్రామాలలో మహిళల చేత గ్రూపులు, ఏర్పాటు చేయడంలోను, ప్రభుత్వము అందించే ప్రతి పథకాన్ని మహిళలకు ప్రజలకు అందించడంలో ముందుంటారన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని రద్దు చేయడం బాధాకరమన్నారు. వివోఏలకు రూ. 10 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. మహిళా సంఘాల ఇచ్చిన రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనే పరిష్కరించక పోతే పోరాటాలను ఉధృతం చేయడంలో వ్యవసాయ కార్మిక సంఘం ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు చంద్రకళ, లక్ష్మి,మహాలక్ష్మి, భాగ్యశ్రీ, లావణ్య, రేణుక వినోద పుష్ప, శంకర్, దొమ్మాట నాంపల్లి యాదయ్య, సందీప్, రాములు రాములు నాగరాజు, రమేష తదితరులు పాల్గొన్నారు

సీఎం కప్ క్రీడల ఫ్లెక్సీలో ఎంపీ జెడ్పీటీసీ ఫోటోలు చేర్చిన అధికారులు



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలో ఈ నెల 15వ తేదిన మోడల్ స్కూల్‌లో ప్రారంభమైన సీఎం కప్పు క్రీడోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో స్థానిక ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డిల ఫోటోలను వేయకపోవడంతో ఈ నెల 16వ 'నవ తెలంగాణ పత్రిక'లో ప్రజా ప్రతినిధులను అవమాన పరుస్తున్న అధికారులు అనే శీర్షిక ప్రచురించడంతో స్పందించిన అధికారులు వెంటనే వారి తప్పు తెలుసుకొని సీఎం కప్పు క్రీడలు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డిల ఫోటోలను ఫ్లెక్సీ లలో వేశారు నిజాలు నిర్భయంగా రాసే 'నవతెలంగాణ పత్రికకు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ స్పందన

అంబలి ఆరోగ్యానికి చాలా మంచిది



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

అంబలి ఆరోగ్యానికి చాలా మంచిదని సీఐ భూమా వీర ప్రసాద్ అన్నారు. బుధవారం గజ్వేల్‌లో శ్రీ వాసవి మాత చలివేంద్రం ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ సిఐ వీర ప్రసాద్ హాజరయ్యారు. అనంతరం అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అంబలి కేంద్రం ప్రయాణికులకు ఎంతో మంచిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగు నూరి సత్యనారాయణ, తోట బిక్షపతి మరుమాముల ఓంకార్, అంతు నురి శివకుమార్, జూలకంటి ప్రభాకర్, అత్తెల్లి లక్ష్మయ్య,డాక్టర్ సుధాకర్, భాషెట్టి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

నాడు బీడు పొలాలు నేడు పంట పొలాలు



ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

నవ తెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు పంటపోలాలన్నీ బీడు వారిపోయాయని, తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత పంట పోలాలు పచ్చని పంటలతో విలసిల్లుతున్నాయని ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో కెసిఆర్ సంపదను సృష్టించారన్నారు. రైతులకు సాగునీరు త్రాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించి, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, మిషన్ కాకతీయ ద్వారా 56 వేల చెరువుల నింపి రూ.10 లక్షల కోట్ల సంపదను సృష్టించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూముల విలువ ఆకాశానికి అంటాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి గ్రామాల రూపు రేఖలు మార్చడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశారన్నారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకోవడం గర్వకారణమన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మోహన్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

మృతురాలి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి పరామర్శించారు. బుధవారం మండలంలోని కాన్గల్ గ్రామనికి చెందిన సోమ గారి మల్లారెడ్డి, నాగిరె డ్డి, హనుమంత రెడ్డిల మాతృమూర్తి లక్ష్మి కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఆయన వెంట రాయపోల్ జెడ్పిటిసి లింగాయపల్లి యాద గిరి,హనుమంతు రెడ్డి,రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి,తుప్పతి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

దంపతులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్



నవ తెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు శిరీష దంపతుల సిల్వర్ జూబ్లీ సందర్భంగా వారిని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి శాలువాతో సన్మానించి, పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కౌన్సిలర్స్ రహీం, ఉప్పల మెట్టయ్య, తలకొక్కలు భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, నాయకులు బాబా, వినయ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

వివాహానికి హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్



నవ తెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ బీఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ దివంగత నేత లింగం యాదవ్ కుమార్తె వివాహానికి విచ్చేసిన వైస్ చైర్మన్ జక్కి బాయ్, కౌన్సిలర్ పంబాల శివకుమార్‌లు వధువరులను ఆశీర్వదించారు. అదే విధంగా మాజీ కో ఆప్షన్ షరీఫ్ , నాచారం డైరెక్టర్ మామిడి నరేష్, నాయకులు పూదరి రాజలింగం, చిటుకుల బాలేందర్ ,దువ్వల బిక్షపతి, మామిడి సురేష్, మెతుకు బాలకృష్ణ, మర్రి స్వామిలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఆర్ అండ్ ఆర్ కాలనీలో కంటి వెలుగు

నవతెలంగాణ-తొగుట : మల్లన్నసాగర్ ముంపు గ్రామం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఆర్ అండ్ ఆర్ లక్ష్మాపూర్ గ్రామంలో గురువారం నుంచి సోమవారం వరకు కంటి వెలుగు పరీక్షలు నిర్వహిస్తారని వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్ తెలిపారు. 3 రోజుల పాటు అంగన్వాడీ కేంద్రంలో కంటి వెలుగు శిబిరం కొనసాగనుందని తెలిపారు. ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పంచాయితీ కార్మికులపై అదనపు పని భారం వద్దు

- పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్

నవ తెలంగాణ-సిద్దిపేట రూరల్

రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండుతుంటే, గ్రామ పంచాయతీ సిబ్బందితో అదనపు పనులు చేయించటం అన్యాయమని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంపా ్లయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులతో వేసవి కాలం పూర్తి అయ్యే వరకు ఉదయం 9 గంటల లోపే పనులు చేయించాలని, గ్రామాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పేరుతో గ్రామ పంచాయతీ కార్మికులపై అదనపు పని భారం మోపోద్దన్నారు. ఒకవైపు ఎండలు మండుతున్నా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ పేరుతో పంచాయితీ కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. ఒక వైపు వైద్య ఆరోగ్య శాఖ ఎండలు ఎక్కువగా ఉన్నాయని, ఉదయం 10 గంటల తర్వాత ఎవరు బయట తిగవద్దు అని చెపుతుంటే , ఇంకో వైపు పంచాయితీ రాజ్ శాఖ అధికారులు మాత్రం కార్మికులతో అధిక పనులు చేయాలని అనడం ఎంతవరకు న్యాయం అన్నారు. ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని చెప్పే మాటలు నీటి మూటలేనన్నారు. మేడే సందర్భంగా 1000/-రూ వేతనం పెంచుతున్నామన్న ముఖ్యమంత్రి ఇప్పుడు ఆ పెంచిన వేతనానికి అదనపు పని భారం మోపుతున్నారని మండి పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పేరుతో అదనపు



పని భారం మోపే సర్క్యూలర్ రద్దు చేయాలని, ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలు, నరేష్, మల్లయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులను తప్పుదోవ పట్టిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

- మల్లన్నసాగర్ వేరు, అదనపు టీఎంసీ పనులు వేరు
- కాంట్రాక్టర్ల తో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్న ఎమ్మెల్యే
- ఏ జీఓ ప్రకారం రైతులకు రూ.13 లక్షల పరిహారం ఇచ్చారో ఎంపి రుజువు చేయాలి
- నిర్వాసితుల పక్షాన పోరాడింది కాంగ్రెస్ పార్టీనే
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

మల్లన్న సాగర్ ప్రాజెక్టు ప్రారంభం నుంచి రైతులను మోసం చేస్తూ, భూములు కోల్పోయిన రైతులకు పూర్తి పరిహారం ఇవ్వకుండా ఎమ్మెల్యే, ఎంపిలు నిర్వాసితులను తప్పుదోవ పట్టిస్తున్నారని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బుధవారం తొగుట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో మల్లన్న సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు సిద్దిపేట, గజ్వేల్ మాదిరి పరిహారం ఇప్పిస్తానని వాగ్దానం చేసిన ఎమ్మెల్యే అదనపు టీఎంసీ కోసం చేసిన భూసేకరణలో రూ.13 లక్షలు ఇప్పించానని ప్రగల్భాలు పలుకుతున్న ఎమ్మెల్యే రఘునందన్ రావుకు మల్లన్న సాగర్ వేరు, అదనపు టిఎంసి కాలువ పనులు వేరు అని తెలియకపోవడం సిగ్గుచేటన్నారు.ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే మల్లన్నసాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు సిద్దిపేట, గజ్వేల్ మాదిరి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సైతం రైతులకు ఇచ్చే పరిహారం విషయంలో ఏ జీఓ ప్రకారం పరిహారం అందించారో సంబంధిత జీఓ కాపీలను చూపాలని ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డికి సవాల్ విసిరారు. వాస్తవానికి రైతుల కు రూ.13 లక్షల కంటే ఎక్కువ పరిహారం ఇవ్వాల్సి ఉందని, చట్టాలను పక్కన పెట్టి కాంట్రాక్టర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని దీనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఎంపి, ఎమ్మెల్యేలు ఇద్దరు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కమీషన్లకు కక్కుర్తి పడి నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇప్పించకుండా మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి, ఉపాధ్యక్షుడు ఉప్పాలయ్య, బి.అనిల్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కే. నర్సింలు,స్వామి,తిరుపతి, రమేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం

మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు

నవ తెలంగాణ-సిద్దిపేట

ఎస్‌పిఎల్‌ను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు వినోద్ మోదాని చేపట్టడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. నిరుపేద వదువులకు పుస్తె మట్టెలు, నిరుపేద కుటుంబాలకు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సామాజిక బాధ్యతగా తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో అంగన్వాడి టీచర్లు, వైద్య సిబ్బంది సేవలు మరువలేనివని తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని లైన్స్ క్లబ్ లో ఆర్ట్ ఆఫ్ గివింగ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు వినోద్ మోదాని మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబాలకు సహాయ సహకారాలు అందిచడంలో పొందే అనుభూతి మరొకటి ఉండదని



తెలిపారు. ఆర్ట్ ఆఫ్ గివింగ్ గత పది సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అంగన్వాడీ టీచర్లు , ఏఎన్‌ఎం లను శాలువాతో సత్కరించి , జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గ్యాదరి రవీందర్, నాయకులు ఆంజనేయులు , శేఖర్, జోజి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సీఎం క్రీడలు

నవ తెలంగాణ -దౌల్తాబాద్

మండల స్థాయి టోర్నమెంట్ ను మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమనుకబడిన గురుకుల పాఠశాలలో మండల అభివృద్ధి అధికారి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో గత మూడు రోజుల క్రితం ప్రారంభమైన క్రీడలు బుధవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ గంగాధరి సంధ్య రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై ఆటల పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాలలో యువతను ప్రోత్సహించే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఆటల పోటీలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు



ముత్యంగారి యాదగిరి, కేత కనకరాజు, అయ్యగారి ఎంపీ ఓ గఫూర్, క్రీడా శిక్షకులు వివిధ గ్రామాల నుంచి ఆటల పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు పాల్గొన్నారు.

రోడ్ల పైన వడ్ల ఆరబోతతో ఇబ్బందులు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని మునిగడప, రాయవరం తదితర గ్రామాల్లో రైతులు పండించిన పంటను అరా పోయటానికి కల్లలు లేక అనునిత్యం రద్దీగా ఉండే రోడ్ల పైన ధాన్యం పోసే సరికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనలు అతి వేగంగా వచ్చిన సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందంటున్నారు. రైతులకు అవగాహన కల్పించే విషయంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు. అలాగే రాత్రి వేల ప్రయాణాలు సాగించే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



నవతెలంగాణ-తొగుట.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిఎం హరీష్, డీసీఎస్ఓ బ్రమ్మ రావులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు .రైతులతో మాట్లాడి కొనుగోలు వేగవంతం చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. వారి వెంట ఏపీఎం మగ్దూం అలీ, తదితరులు ఉన్నారు.

గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం



నవతెలంగాణ-గజ్వేల్

2023 అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ కోశాధికారి నాయిని తిరుపతి అన్నారు. సిద్దిపేట జిల్లా, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నాయకత్వం గజ్వేల్‌లో జెండా ఎగరవేస్తాన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయన్నారు. గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ఎమ్మెల్యేతో పాటు పార్లమెంటు, మున్సిపల్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగరవేస్తామన్నారు.